www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20 రాజన్న సిరిసిల్ల

ఆదివారం | 27-8-2017



బహురూపాయ..

భజేహం..

- ఘనంగా నవరాత్రి వేడుకలు ప్రారంభం
- కొలువుదీరిన గణనాథులు

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల/ ◆ వేములవాడ

20



రాజన్న క్షేత్రంలో కొలువైన

బొజ్జగణపయ్య

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై

ఏకాభిప్రాయం..

- జిల్లా సస్యశ్యామలం కావడానికి అభ్యంతరాలు లేవు
- పరిహారం ఫలహారంగా కాదు.. భోజనంగా ఉండాలి : రైతులు
- అభిప్రాయాల్లో... గులాబీ నేతలదే జోరు
- ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తా... : కలెక్టర్
- నర్మాల వద్దకు తరలివచ్చిన రైతులు, ప్రజాప్రతినిధులు
- సజావుగా కాళేశ్వరం ప్రాజెక్ట్ పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణ

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

9



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృష్ణభాస్కర్



ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న నాయకులు, ప్రజలు,

రాజన్న సన్నిధిలో 2 నుంచి

వరుణయాగం..

- వర్షాలు సమృద్ధిగా కురవాలని పూజలు
- మూడు రోజుల పాటు ఆర్జిత సేవలు రద్దు

◆ వేములవాడ

20

ప్రభుత్వ భూములు

దళితులకే దక్కాలి..

- దీక్షా శిబిరాన్ని సందర్శించిన కాంగ్రెస్, బీఎస్పీ, బీజేపీ నేతలు

◆ ఎల్లారెడ్డిపేట

3

ప్రజాభిప్రాయ సేకరణ సభలో

గలాటా..

- ప్రతిపక్ష నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీస్‌లు..

◆ గంభీరావుపేట



ప్రతిపక్ష నాయకులను బలవంతంగా లాక్కెళ్తున్న పోలీసులు.

పల్లెల్లో మొదలైన


పంచాయితీ..

- ముగిసిన సర్పంచ్‌ల నాలుగేళ్ల పాలన
- ఉపసర్పంచ్ స్థానాలకు అవిశ్వాస బెడద
- పల్లెల్లో జోరందుకున్న రాజకీయాలు
- రాబోయే ఎన్నికల్లో చక్రం తిప్పేందుకు వ్యూహం

పల్లెల్లో పంచాయితీ మొదలైంది. సర్పంచ్‌ల పదవీ కాలం నాలుగు సంవత్సరాలు పూర్తికావడంతో పంచాయతీల్లో అవిశ్వాస తీర్మానాలు పెట్టేందుకు రాజ్యాంగబద్ధ హక్కు లభించింది. ప్రజల ద్వారా నేరుగా ఎన్నికైన సర్పంచ్‌లపై అవిశ్వాసం పెట్టే వీలులేదు. కానీ పరోక్షంగా ఎన్నికైన ఉపసర్పంచ్‌పై మాత్రం అవిశ్వాసం పెట్టే అవకాశం వార్డు సభ్యులకు దక్కుతోంది. దీంతో ఇన్నాళ్లు ఏ లొల్లి లేకుండా ఉన్న పల్లెల్లో అవిశ్వాస తీర్మానాలు జోరందుకున్నాయి. జిల్లాలో మొదటగా వేములవాడ మండలం నాంపెల్లి గ్రామపంచాయితీ ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టారు. మిగతా పంచాయితీల్లో కూడా ఇప్పుడిప్పుడే లుకలుకలు మొదలవుతున్నాయి. పంచాయతీలు ఎన్నికలు దగ్గరపడుతుండడంతో పల్లెల్లో రాజకీయాలు అప్పుడే జోరందుకున్నాయి.

◆ వేములవాడ టౌన్

10,11



ఎగువ మానేరులోకి భారీగా వరద

- జిల్లాలో 7 మిల్లీమీటర్ల వర్షం
- 11 ఫీట్లకు చేరిన నీటి మట్టం

3



ఉధృతంగా ప్రవహిస్తున్న పాల్వంచ వాగు

అక్షర దివిటీలు.. అలిశెట్టి కవితలు

● సాహితీవేత్త డాక్టర్ కలువకుంట రామకృష్ణ



ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: రెండు దశాబ్దాలకు పైగా సాహిత్య సృజన, బోధనలతో నిరంతర ప్రయాణం చేస్తున్న సాహితీ యాత్రికుడు డాక్టర్ కలువకుంట రామకృష్ణ జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజికళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. డిగ్రీలో ఉండగా సరస్వతీ శతకం రాసిన ఆయన సాహిత్య సాహిత్యం, అక్షర దీపాలు, ప్రేయనా చిరునామా, ఆలోక న, కలువకుంట నానీలు, హరితయా త్ర వంటి పుస్తకాలు రాశారు. రాష్ట్రపతి చేతుల మీదుగా సామాజిక సేవా పురస్కారం పొందిన ఆ యన తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఉన్నా రు. ఇంటర్మీడియట్ పాఠ్య పుస్తకాల రచయితగా, సాహితీవేత్త గా, సమీక్షకుడిగా, విమర్శకుడిగా ఉన్న రామకృష్ణ అలిశెట్టి ప్రభాకర్ కవిత్వంతో పాటు అలిశెట్టి ఏడు కవితా ఖండికల సంపుటి తనకు నచ్చిందంటూ అభిప్రాయాలు ఇలా పంచుకున్నారు.


నాకు నచ్చిన పుస్తకం

అలిశెట్టి ప్రభాకర్ జనవరి 12, 1954న జన్మించి అదే తేదీన 1993న మృతి చెందారు. ఆయన రచించిన ఎర్ర పావురాలు, మంటల జెండాలు, చురకలు, రక్తరేఖ, ఎన్నికల ఎండమావి, సంక్షోభ గీతం, సిటీ లైఫ్ వంటి కవిత్వ సంకలనాలను కలిపి ఇటీవల అలిశెట్టి ప్రభాకర్ కవిత పేరుతో పుస్తకాన్ని ప్రచురించారు. సమస్త ప్రజల సమస్యలనే కవితా వస్తువులుగా తీసుకొని సంఘర్షణాత్మక సమకాలీనసమాజాన్ని చిత్రిక పట్టిన పుస్తకమిది. పాలరాతిబొమ్మైనా/పార్లమెంట్ భవనమైనా, వాడు చుడితేనే శ్రీకారం/వాడు కడితేనే ఆకారం అంటూ శ్రమ జీవుల ఔన్నత్యాన్ని ప్రశంసించాడు. పాఠ్యాంశంగా ఈ కవిత రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు చదువుకున్నారు. సామ్రాజ్యవాదాన్ని నిరసిస్తూ ఏ దేశం శిరసు మీద/మోపిన/పాదాలైనా/హోదాలైనా సామ్రాజ్యవాదాలేనని సూటిగా కవిత్వ ప్రయోజనాన్ని తెలిపారు. గుండె నిండా బాధ/ కళ్లనిండా నీళ్లున్నప్పుడు/మాట పెగలదు అంటూ ఒక ఉద్వేగ భరిత సన్నివేశంలోకి తీసుకెళ్లాడు. ప్రభాకర్ రాసిన వేశ్య కవిత ప్రపంచ కవిత్వంలోనే ఒక విశిష్ట స్థానం పొందింది. తను శవమై/ఒకరికి వశమై/ తనువు పుండై/ ఒకరికి పండై/ఎప్పుడూ ఎడైరా ఎందరికో ఒయాసిస్సై అంటూ శవం - వశం, పండు - పుండు వంటి చిన్న పదాల మార్పుతో నిప్పుకణికల్ని విసిరాడు. అసామాన్యంగా ప్రశ్నించే తత్వాన్ని ఈనాటి యువ కవులు అలిశెట్టి అక్షరం స్ఫూర్తిగా మలచుకోవాలి. బాధలే ముడి సరుకుగా కవిత్వం చిన్న అక్షరాల్లో తుపాకీ తూటాల్లా పేల్చిన అక్షర శతఘ్ని అలిశెట్టి. న్యాయాన్ని ఏకీలు కాకీలు/ విరగ్గొట్టుగల వాడే వకీలు అంటాడు. అలిశెట్టి సిటీలైఫ్ ఆంధ్రజ్యోతిలో వరుసగా ప్రచురితమైన మినీ కవితల సమాహారం. మర ణం నా చివరి చరణం కాదు అంటూ మరణించే దాకా కవిత్వా న్ని ధారలుగా కుమ్మరించి హఠాత్తుగా వెళ్లిపోయిన అలిశెట్టి కవిత్వం అజరామరం. మానవీయ విలువలకు చైతన్యానికి, సగటు జీవి ఎండిన డొక్కలను కవిత్వీకరించి మార్పు కోసం పరితపించిన ప్రభాకర్ కవిత్వాన్ని ప్రతి ఒక్కరూ తప్పక చదవాలి.



అలిశెట్టి ప్రభాకర్ కవితా సంపుటి

ముక్కుకు అందం ముక్కెర









ఆదివారం ప్రత్యేకం

హుజూరాబాద్ టౌన్: ఈతరం అమ్మాయి లు లిపిస్టిక్, నెయిల్ పాలిష్, మేకప్‌లతోపాటు ఇంకా తమ అందానికి మెరుగులు దిద్దుకోవడానికి ముక్కు పుడకలను ధరిస్తున్నారు. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల వారే ఎక్కువగా పెట్టుకునే ఈ సంస్కృతి ఇప్పుడు పట్టణాలలో కూడా అధికమవుతుంది. ఒకప్పుడు ముక్కు పుడక పెట్టుకోవడానికి నామోషీగా ఫీలయ్యే అమ్మాయిలు ఈ రోజు రకరకాల డిజైన్లవి ధరిస్తున్నా రు. అమ్మమ్మలు, నానమ్మలు ముక్కుపుడక పెట్టుకొని కనబడే వారు. దశాబ్దం క్రితం వరకు ముక్కుపుల్లలు అంటే ముక్కెర పెళ్లిళ్ల సందర్భంగా ధరించేవారు. ఇప్పుడు ముక్కు పుల్ల పెట్టుకోవడం అందులో రకరకాల డిజైన్లతో ధరించడం ఫ్యాషనైంది. చిన్నప్పుడు ముక్కు కుట్టించుకోవడానికి ఇష్టపడని అమ్మాయి లు ఇప్పుడు కుట్టించుకుంటున్నారు. కళాశాలలకు వెళ్లే యువతులతో పాటు మధ్య వయస్కులు కూడా ముక్కు పుల్లలు ధరి స్తున్నారు. మహిళల ఆసక్తి మేరకు వ్యాపారులు కూడా రకరకాల డిజైన్లతో కూడిన ముక్కు పుడకలను అందుబాటులో ఉంచుతున్నారు. ఒకరాయిలేదా ఎక్కువ సంఖ్య రాళ్లతో పొదగబడిన ముత్యాలు, ఎనామిల్ రంగులతో గల రాళ్ల పొదిగిన ముక్కు పుల్లలు, పువ్వులు, ఆకులు, గుండ్రంగా ఉండే డిజైన్లతో పాటు రకరకాల డిజైన్లలోఅందుబాటులోఉన్నాయి.ఎవరి స్థాయికి తగ్గట్టుగా వారుకొనుగోలు చేయడానికిసిల్వర్,గోల్డ్, ప్లాటినం, డైమండ్‌లలో కూడా లభిస్తున్నాయి. పెళ్లిళ్లలోవధువుతో పాటు ఇతర యువతు లు,మహిళ లుదరిస్తున్నారు.ఏదేమైనా'ఓల్డ్ఈజ్‌గోల్డ్' అన్నట్లు నాటి ఫ్యాషనే నేడు యూత్ ఇష్టపడుతున్నారు.





ఫ్యాషన్‌గా ఉంటుందని...

● అనూష, డిగ్రీ విద్యార్థిని

ఫ్యాషన్‌గా ఉంటుందని పదో తరగతి నుంచి ముక్కు పుడకను ధరిస్తున్నాను. గతంలో ఇష్టపడకపోయిన ఇప్పుడు అదే ఫ్యాషన్‌గా మారింది. సినిమాల్లో, టీవీ సీరియల్స్‌లో కూడా ఎక్కువ శాతం మహిళలుముక్కు పుడక ధరిస్తున్నారు.



ముక్కు పుడక ధరించడం ఇష్టం

● సమ్రీన్, డిగ్రీ విద్యార్థిని

8వ తరగతి నుంచి ముక్కు పుడకను ధరిస్తున్నాను. ముక్కు పుడక ముక్కుకు లేకపోవడంతో బోసిపోయినట్లు ఉంటుంది. తోటి స్నేహితులు ముక్కు పుల్ల ధరిస్తున్నారు. వారిలాగే ధరించాలని నాకు కూడా ఉంది.



సంప్రదాయ బద్ధంగా ముక్కు పుడక ధరిస్తున్నాను

● సింధుజ, డిగ్రీ విద్యార్థిని

తల్లిదండ్రులు చిన్నప్పుడు ముక్కుకు రంధ్రాలు చేయించారు. నాకు ఊహ తెలిసినప్పట్నుంచి ముక్కు పుడకను ధరిస్తున్నాను. చిన్నప్పుడు మామూలుగా ఉన్న ముక్కు పుడక ఇప్పుడు ఫ్యాషన్ అయ్యింది. దీన్ని ధరించడమంటే చాలా హ్యాపీ.

వేములవాడ ఆలయ సమాచారం

నేడు, రేపు లఘుదర్శనం

వేములవాడ : వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఆది, సోమవారాలలో లఘుదర్శనం అమలు చేయనున్నారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున రెండు రోజుల పాటు గర్భాలయంలోకి ప్రవేశం నిలిపివేసి లఘుదర్శనం అమలు చేయాలని నిర్ణయించినట్లు ఆలయ ఈవో దూస రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో 27వ తేదీ ఆదివారం నాడు నిర్వహించనున్న పూజల వివరాలు..

ఉ.3-45 మంగళవాయిద్యాలు
ఉ.4-00 సుప్రభాతం
ఉ.5-00 ప్రాతఃకాల పూజ
ఉ.6-00 శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
ఉ.11-45 శ్రీస్వామివారికి మహానివేదన (దర్శనం లేదు)
మ.12-30 శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
సా.6-00 ప్రదోశపూజ (లఘు దర్శనం)
సా.7-00 శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
రా.9-00 శ్రీస్వామివారి నిశిపూజ (లఘుదర్శనం)
రా.10-00 శ్రీస్వామివారి పవళింపు సేవ (దర్శనం లేదు)

పెన్షన్ ప్రభుత్వ ఉద్యోగుల హక్కు

● దారం శ్రీనివాస్‌రెడ్డి, ఆడిట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు

సుభాష్‌నగర్: 1-9-2004 నుంచి ఉద్యోగాలు పొందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం లేదు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు. సుప్రీంకోర్టు పెన్షన్ ఉద్యోగుల హక్కు అని ఏనాడో తీర్పు నిచ్చింది. 1-9-2004కు ముందు ఉద్యోగాలు పొందిన వారి పెన్షన్, గ్రాడ్యూటీ ప్రభుత్వం నిర్ణయిస్తుంది. తర్వాత ఉద్యోగం పొందిన వారి పెన్షన్ షేర్ మార్కెట్‌పై ఆధారపడి ఉంటుంది. సీపీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగుల పే డీఏ నుంచి 10 శాతం నగదుతో పాటు పది శా తం నగదు కలిపి వివిధ సంస్థల్లో మదుపు చేస్తోంది. ఈ విధానంపై ప్రభుత్వం ఎలాంటి భరోసా ఇవ్వ డం లేదు. ఈ ఉద్యోగులకు ప్రాన్ (పర్మినెంట్ రిటైర్డ్‌మెంట్ అకౌంట్ నంబర్) ను ప్రభుత్వం కేటాయించంది. ఈ ఖాతాలో 20 శాతం జమ అవుతుంది. దీ నికి సంబంధించిన స్టేట్‌మెంట్ ఉద్యోగికి అందుతుంది. ఉదాహరణకు సీపీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగి విధుల్లోకి చేరిన 5 సంవత్సరాల తర్వాత నుంచి ప్రాన్‌కార్డును జారీ చేశారు. 5 సంవత్సరాలకు సంబంధించిన డబ్బుఎంత జ మయిందనేది ఇంత వరకు ప్రభుత్వం స్పష్టం చేయడం లేదు.ఇలాంటి భద్రత, భరోసా లేని సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి.



ఉద్యోగి వాయిస్

నిరసనకు కదలి రండి..

● టీసీపీఎస్‌ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మాండ్ల భాస్కర్



మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: నూతన పెన్షన్ విధానాన్ని నిరసిస్తూ సెప్టెంబర్ 1న జిల్లా కలెక్టరేట్ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిర్వహించే చీకటి దినం నిరసన ధర్నాకు కదలిరావాలని టీసీపీఎస్‌ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మాండ్ల భాస్కర్ పిలుపునిచ్చారు. శనివారం సిరిసిల్లలో సీపీఎస్ ఉద్యోగుల చీకటి దినం ధర్నా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు అభద్రత భావంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యాద రవి, ప్రధాన కార్యదర్శి గుండెల్లి రవీందర్, టీపీటీఎఫ్ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, యూటీఎఫ్ అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్, ఎస్టీయూ అధ్యక్షుడు దయానంద్, టీపీయూఎస్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, టీటీఎఫ్ అధ్యక్షుడు పాతూరి మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మదన్‌లాల్, ఎంఎస్టీఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బీటీఏ అధ్యక్షుడు గంగారాజు, పీఆర్‌టీయూ అధ్యక్షుడు సజ్జనం శ్రీనివాస్, ఎస్టీటీఎఫ్ అధ్యక్షుడు హాజ్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు దళితులకే దక్కాలి

● దీక్షా శిబిరాన్ని సందర్శించిన కాంగ్రెస్, బీఎస్పీ, బీజేపీ నేతలు

ఎల్లారెడ్డిపేట: రాష్ట్రంలోని ప్రభుత్వ భూములన్నీ దళితుల భూములేనని అవి వారికే దక్కాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బాలయ్య డిమాండ్ చేశారు. గత ఆరు రోజులుగా గొల్లపల్లికి చెందిన దళితులు వారి భూములు వారికే దక్కాలంటూ రిలే దీక్ష చేపట్టగా శనివారం దీక్షా శిబిరాన్ని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు బాలయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్‌రెడ్డి, రజక సంఘం రాష్ట్ర ప్రతినిధి శ్రీలక్ష్మి, బీజేపీ దళిత మోర్చా అధ్యక్షుడు గడ్డం నాగరాజు, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు రాంచంద్రం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు తదితరులు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1961లో గొల్లపల్లి దళితులకు అప్పటి ప్రభుత్వం 122/2 సర్వే నెంబర్‌లో 3 ఎకరాల 2 గుంటల స్థలాన్ని కేటాయించిందని, ప్రస్తుతం టీఆర్‌ఎస్ ప్రభుత్వం కుట్రపూరితంగా ఆ భూమిని లాక్కొని డబుల్ బెడ్‌రూంల ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం దళిత వ్యతిరేక ప్రభుత్వంగా మారిందని, కేవలం దళితుల పైనే కక్ష కట్టి అణచివేతకు గురిచేస్తోందని ఆరోపించారు. నేరెళ్ల సంఘటనలో ఎస్పీని ఎందుకు సస్పెండ్ చేయడం లేదని ఈ సందర్భంగా ప్రశ్నించారు. అధికార పార్టీకి తొత్తులుగా పని చేస్తున్న అధికారులకు ప్రజలు రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పే పరిస్థితి వస్తుందన్నారు. సిరిసిల్ల జిల్లాను సాధించుకున్నట్లే దళితుల భూములు దళితులకు చెందే విధంగా వారి వెంటే ఉంటామని కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి డబుల్ బెడ్‌రూంల ఇండ్ల నిర్మాణాలను దళితుల భూముల్లో కాకుండా మరో చోట చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు బండారి బాల్‌రెడ్డి, కానాపురం లక్ష్మన్, దొమ్మాటి నర్సయ్య, స్వామిగౌడ్, బుగ్గరెడ్డి, పర్శరాములు, సాహెబ్, అంకని భాను, మల్యాల రమేశ్, చాకలి రమేశ్, బొల్లి లింగం, పాతూరి సత్యనారాయణ, మాధవరెడ్డి, పందిర్ల నారాయణగౌడ్ పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేటలో రిలేనిరాహార దీక్షకు మద్దతు తెలుపుతున్న కేకే

రజకులకు ఏదీ ప్రభుత్వ సాయం..

● రజక ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ శ్రీ లక్ష్మి

● గంభీరావుపేటకు చేరిన చారిత్రక చాకలి మహా పాదయాత్ర..

గంభీరావుపేట: అన్ని రంగాల్లో రజకులకు ఎలాంటి ప్రభుత్వ సహాయం అందక అణదొక్కబడుతున్నారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడ అదే తీరు కొనసాగుతుందని, ప్రభుత్వాల మెడలు వంచైనా ఎస్సీ జాబితాలో చేరుతామని రజక ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ్ల శ్రీ లక్ష్మి వెల్లడించారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఖమ్మం జిల్లా భద్రచలం నుంచి ప్రారంభించిన చారిత్రక చాకలి మహా పాదయాత్ర 56వ రోజున శుక్రవారం గంభీరావుపేటకు చేరింది. శ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రానికి ఈ పాదయాత్ర చేరగానే డబ్బు చప్పుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గాంధీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వాలు, పాలకులు మారినా రజకుల జీవితాల్లో మార్పు రావడం లేదన్నారు. ఇప్పటి వరకు 9 జిల్లాల్లో పాదయాత్ర చేసినట్లు తెలిపారు. ఇప్పటికే పాదయాత్ర 1,861 కిలో మీటర్ల పొడవున కాలి నడక కొనసాగిందని స్పష్టం చేశారు. తమ హక్కులను సాధించుకోవడానికి పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందైనా.. ఏర్పడ్డాకైనా రజకులపై ప్రభుత్వాల ధోరణి ఒకే విధంగా ఉందన్నారు. సాంఘిక బహిష్కరణలతో పాటు హత్యలు, అత్యాచారాలు, దాడులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయన్నారు. నేరెళ్ళ ఘటనలో కూడ బాధితుల్లో ఇద్దరు రజకులే ఉన్నారని పేర్కొన్నారు. 1984లో ఇందిరాగాంధీ హయాంలోనే చాకలి కులస్థులను ఎస్సీ జాబితాలో చేర్చ వచ్చనే ఉత్తర్వులు వెలువడ్డా ఆనాటి నుంచి ప్రభుత్వాలు మారుతున్నా.. అధికారులు మారుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన రజకులకు ఉద్యోగ అవకాశాలు మాత్రం మొండిచేయి చూపుతున్నారని ఆరోపించారు. చాకలి కులస్థుల్లో నిరుద్యోగులు ఎంత మంది ఉన్నారో తెలుసుకొని ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా ఎలాంటి బ్యాంక్‌లకు షరతులకు సంబంధం లేకుండా రజకులకు ఇంటికో 5 లక్షలు రుణం ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షుడు సుద్దాల భూమయ్య, మండల రజక సంఘం నాయకులు వెంకటస్వామి, గంభీరావుపేట పట్టణ రజక సంఘం అధ్యక్షుడు పెద్ద మైసన్నగారి నర్సయ్య, గూడెం రాజనర్సు, గూడెం బాలబూదయ్య, పెద్దమైసన్నగారి రాములు, చిన్నమైసన్నగారి దేవయ్య, పెద్దకర్రోల్ల నర్సయ్య, చిన్నకర్రోల్ల నారాయణ, గూడెం పాపయ్య, గూడెం రాజు, దివిటి గోపాల్, దివిటి బిక్షపతి, పెద్ద మైసన్నగారి బాగయ్య, గూడెం రాజు, చిన్నమైసన్నగారి నర్స య్య, గూడెం చిన్న బాల బూదయ్య తదితరులు పాల్గొన్నారు.



గంభీరావుపేటకు చేరిన మహా పాదయాత్ర

జిల్లాలో 7 మిల్లీమీటర్ల వర్షం

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: జిల్లాలో శనివారం 7 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జిల్లాలోని రుద్రంగి మండలంలో 9.35 మిల్లీ మీటర్ల వర్షం కురవగా చందుర్తిలో 2.85, వేములవాడ రూరల్‌లో 3.65, బోయిన్‌పల్లిలో 1.3, సిరిసిల్లలో 2.8, కోనరావుపేటలో 0.97, ఎల్లారెడ్డిపేటలో 5.85, వీర్నపల్లిలో 6.8, గంభీరావుపేటలో 29.25, ముస్తాబాద్‌లో 25.55, తంగళ్లపల్లిలో 1.5, ఇల్లంతకుంటలో 1.15 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా గడిచిన మూడు నెలల్లో 572.1 మి.మీ. సాధారణ వర్షపాతానికి 431.0 మి.మీ. వర్షం కురిసింది.

ఎగువ మానేరులోకి భారీగా వరదనీరు

గంభీరావుపేట: గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్‌లోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. శనివారం తెల్లవారుజామున ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి జిల్లాలోని పాల్వంచ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇంతకుముందు 9 ఫీట్లకు ఉన్న ఎగువ మానేరు నీటిమట్టం పాల్వంచ వాగు వరద నీటితో 11 ఫీట్లకు చేరింది. ఎగువ ప్రాంతంలో వర్షాలు ఇదే విధంగా కురిస్తే మానేరు నీటి మట్టం మరింత పెరిగే అవకాశం ఉంది.

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ల వితరణ

ముస్తాబాద్: ఇతరులకు సేవ చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కెకె మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చీకోడ్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని గల్ఫ్‌లో వ్యాపారం చేస్తున్న పూర్వ విద్యార్థి గూడ అశోక్‌రెడ్డి రూ.32 వేల విలువ చేసే కంప్యూటర్లను వితరణ చేశారు. ఆధునిక సాంకేతిక విద్యను అందించాలన్న ఉద్దేశ్యంతో కంప్యూటర్లను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతిరెడ్డి రాజయ్య, పీఎసీఎస్ ఛైర్మన్ కనమేని చక్రధర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, హెచ్‌ఎం సమ్మయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శిథిలమైన విద్యుత్ స్తంభాల తొలగింపు



పనులను పరిశీలిస్తున్న సెస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్: సిరిసిల్ల పట్టణం నెహ్రూ నగర్‌లో శిథిలావస్థలో ఉన్న సిమెంట్ విద్యుత్ స్తంభాలను శనివారం సెస్ అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది తొలగించి కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ స్తంభాలను తొలగింపు కార్యక్రమాన్ని సెస్ వైస్ చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్, గ్రంథాలయ జిల్లా ఛైర్మన్ ఆకునూరి శంకయ్య, కౌన్సిలర్ రిక్కుమల్ల సంపత్, టీఆర్ఎస్ నాయకులు గడ్డం భూంరెడ్డి, గోలి వెంకటరామన్న తదితరులు పరిశీలించారు.

రగుడులో విద్యార్థులకు రుబెల్లా టీకాలు

సిరిసిల్ల రూరల్: సిరిసిల్ల మండలం రగుడు గ్రామంలో శనివారం పిల్లలు, విద్యార్థులకు వైద్యబృందాలు రుబెల్లా టీకాలను వేయగా ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ పోచవేణి గంగయ్యాయాదవ్ ప్రారంభించారు. తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్య సిబ్బంది ప్రభుత్వ పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు రుబెల్లా టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ జనసేన నాయకులు బూర తిరుపతి, మాస రామకృష్ణ, బైకని బాలయ్య, ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం



సమావేశమైన సైకాలజిస్ట్ అసోసియేషన్ సభ్యులు

సిరిసిల్ల టౌన్: తెలంగాణ సైకాల జిస్ట్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శనివారం సిరిసిల్ల పట్టణంలో జరిగిన సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా యెలగొండ అంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు వేణు, ఉపాధ్యక్షుడఇగా బి నరేందర్, కోశాధికారిగా బిల్ల చంద్రమౌళి, సహాయ కార్యదర్శిగా తాటిపాముల కృష్ణహరి, కార్యవర్గ సభ్యులుగా ఎన్ నాగజ్యోతి, ఎం శ్రీరాంలను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సైకాలజిస్ట్ కె పున్నంచందర్, సభ్యులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ గంభీరావుపేట మండల కార్యవర్గం



వేణుగోపాలచారి

గంభీరావు పేట: పీఆర్‌టీయూ పీఎస్ మండల కార్యవర్గం ఎన్నికయింది. ఎన్నికలు జిల్లా అధ్యక్షుడు గన్నమనేని శ్రీనివాస్‌రావు సమక్షంలో జరిగాయి. నూతన అధ్యక్షుడిగా తంగళ్ళపల్లి వేణుగోపాలచారి, ప్రధాన కార్యదర్శిగా సాంబారి లక్ష్మీనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎర్ర ప్రవీణ్, మహిళ కార్యదర్శిగా కె స్రవంతి, కార్యదర్శిగా అజ్జ రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా జీడి రవీందర్, నర్సింహరాజు, సుదాకర్, దేవరాజు, మనోహర్, పర్శరాములు, రమ, గంగ, రమేష్, సతీస్, రాజేష్, బాల్‌రాజు, ఉస్మాన్, శ్రీనివాస్‌గౌడ్, ప్రకాష్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మాన్వాడ శంకర్ వ్యవహరించారు.

గ్రామ గ్రామాన కొలువుదీరిన విఘ్నేశ్వరుడు



రగుడులో పూజలు చేస్తున్న బీజేవైఎం నాయకులు విష్ణువర్ధన్



ఎల్లారెడ్డిపేటలో కొలువుదీరిన గణనాథుడు



తంగళ్లపల్లిలో కూరగాయలతో తయారు చేసిన వినాయకునితో విద్యార్థిని అంకిత

సిరిసిల్ల రూరల్: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిరిసిల్ల మండలంలోని గ్రామాల్లో శుక్రవారం విఘ్నేశ్వరులను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని రగుడు, చంద్రంపేట, ముష్టిపెల్లి, రాజీవ్‌నగర్, చిన్నబోనాల, పెద్దబోనాల, పెద్దూరు, ఇప్పలపల్లె, దూప్యతండా, జెగ్గారావుపల్లె, సర్ధాపూర్ గ్రామాల్లో యువజన సంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో మండపాలు ఏర్పాటు చేశారు. వినాయకులను నెలకొల్పి పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ జూపెల్లి శ్రీలత శ్రీనాథ్‌రావు, మాజీ ఎంపీపీ దడిగెల కమలాబాయ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అగ్గి రాములు, సర్పంచ్‌లు అదిపెల్లి లక్ష్మీ దేవయ్య, కంచర్ల కవిత అమరేంధర్, మధునాల లవణ్య, గొల్లపెల్లి బాలయ్యగౌడ్, పులి శ్రీనివాస్, పోచవేణి గంగయ్య యాదవ్, ఎంపీటీసీలు బుర్ర మల్లికార్జున్‌గౌడ్, సూర దేవరాజు, సింగిల్ విండో అధ్యక్షులు ఉలిసే తిరుపతి, జెట్టి దేవయ్య, కోంపెల్లి మహేష్, పోచవేణి ఎల్లయ్యయాదవ్, బీజేవైఏం నాయకులు బూర విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంటలో..

ఇల్లంతకుంట: మండలంలో వినాయక చవితి వేడుకలు శుక్రవారం భక్తిప్రపత్తుల మధ్య ప్రారంభమయ్యాయి. వివిద గ్రామాల్లో యువకులు మేళతాళాల మధ్య గణపతి విగ్రహాలను తీసుకు వచ్చి మండపాలలో ప్రతిష్టించారు. పొత్తూర్ గ్రామంలో అత్యధికం మట్టితో తయారుచేసిన విగ్రహాలనే నెలకొల్పారు.

ఎల్లారెడ్డిపేటలో..

ఎల్లారెడ్డి పేట: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో యూత్ సంఘాలు, కుల సంఘాలు పలు దేవాలయాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని రథశాల ప్రాంతంలో ఒకేచోట గ్రామానికి చెందిన పలు సంఘాలు ఏర్పాటు చేసిన వినాయక మండపాలు ఆకట్టుకుంటున్నాయి.

ముస్తాబాద్‌లో..

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు, పోతుగల్, ఆవునూర్, గూడెం, కొండాపూర్, నామాపూర్ మోర్రాయిపల్లె, మోయినికుంట తదితర గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఊరూరా వినాయక మండపాలను యువజన సంఘాలు, కులసంఘాలు, భక్తులు ఏర్పాటు చేసి వినాయకుల విగ్రహాలను కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తంగళ్లపల్లిలో..

తంగళ్లపల్లి: మండలంలోని గ్రామాల్లో మండపాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను నెలకొల్పారు. మండపాలను విద్యుత్తు దీపాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నేరెళ్ల గురుకులం పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థి అంకిత రెండు రకాల కురగాయలు ఆలుగడ్డ, బీరకాయలతో వినాయకుడిని అందంగా తయారు చేసింది

ఉద్యోగ భద్రత ప్రభుత్వం కల్పించాలి

● సెర్ప్ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం ప్రకటించిన కేకే



సంఘీభావం తెలుపుతున్న కెకె మహేందర్‌రెడ్డి

సిరిసిల్ల రూరల్: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో పేదరికంలో మగ్గిపోతున్నారని వారికి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి అదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కెకె మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిరిసిల్లలో కలెక్టరేట్ ఎదుట వారం రోజులుగా సెర్ప్ ఉద్యోగుల నిరవధిక సమ్మె కొనసాగుతుండగా శనివారం దీక్షా శిబిరాన్ని కెకె మహేందర్ రెడ్డి సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలను గుర్తించి వారిని అదుకునేందుకు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సెర్ప్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని వారికి వేతనాలు పెంచాలన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించి సెర్ప్ హెచ్‌ఆర్ పాలసీని వర్తింపజేయాలని, ప్రతి ఉద్యోగికి నెలకు రూ. 18,500, అటెండర్ రూ. 10,500 చొప్పు వేతనాలు చెల్లించడంతో పాటు హెల్త్‌కార్డులు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్ శ్రీనివాస్, కళ్యాణి, నాగలక్ష్మీ, నరేష్, సునీత, మంజూల, సంధ్య, ఎల్లవ్వ, మైసవ్వ, లింగవ్వ తదితరులు పాల్గొన్నారు.

నేరెళ్ల ప్రభుత్వ పాఠశాలలో...
కృష్ణాష్టమి వేడుకలు



ఉట్టి కొడుతున్న చిన్నారులు

తంగళ్లపల్లి: మండలంలోని నేరెళ్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు కృష్ణుడి, గోపికల వేషధారణతో ఉట్టిని కొట్టడం అకట్టుకుంది. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెప్యాల అరుణ ఆంజనేయులు, ఏంపీటీసీ పొన్నం మంజుల చందు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీఎస్ఎస్ కళాకారుల ప్రదర్శన

తంగళ్లపల్లి: మండలంలోని రాంచంద్రపూర్ గ్రామంలో టీఎస్ఎస్ కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి ప్రసన్న శశిధర్, కళాకారులు అకునూరి దేవయ్య, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డున పడ్డ జ్ఞాపకం..



రోడ్డు మీద పడేసిన ప్రజారాజ్యం బ్యానర్లు, పోస్టర్లు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: రాజకీయాల్లోకి వచ్చిన నటుడు చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించక ముందు, ప్రకటించిన తర్వాత తన ప్రస్థానాన్ని తిరుపతి తరువాత సిరిసిల్ల నుంచే మొదలుపెట్టారు. ప్రజారాజ్యం ద్వారా ఏదో జరుగుతుందని ప్రజలు ఊహించినా కనుమరుగయింది. సిరిసిల్లలో కొంత మంది వస్త్ర వ్యాపారులను మాత్రం వీధిన పడేసింది. ప్రజారాజ్యం పార్టీకి బ్యానర్లు, టోపీలను ప్రచార సామాగ్రిని తయారు చేశారు. ఎన్నికల అనంతరం కూడా కొనుగోలు ఉంటుందని భారీగా తయారు చేసి నష్టపోయారు. ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావడంతో చాలాకాలంగా బ్యానర్లు, టోపీలను గోడౌన్‌లలో దాచిపెట్టి చివరకు రోడ్డుమీద పడవేసారు. దీంతో రోడ్డు పక్కన కనిపిస్తున్న బ్యానర్లు చూసి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నారు.

అడవిపందుల దాడిలో పత్తిపంట ధ్వంసం..

చందుర్తి : మండలంలోని మర్రిగడ్డ గ్రామంలో ఓ రైతుకు చెందిన పత్తిపంటను అడవిపందులు శుక్రవారం రాత్రి ధ్వంసం చేశాయి. గ్రామస్థుల కథనం ప్రకారం దారం జీవన్‌రెడ్డి తనకున్న భూమిలో రెండు ఎకరాలలో పత్తిపంటను వేశాడు. అడవిపందులు గుంపులుగా వచ్చి దాదాపు ఎకరం పంటను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. అటవీశాఖ అధికారులు పంటను పరిశీలించి బాధిత రైతుకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఉపసర్పంచ్ బొడిగె అనీల్ కోరారు.

'సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటించాలి'



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

చందుర్తి : సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధా న కార్యదర్శి మొగిలి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. చందుర్తి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 1ని విద్రోహ దినంగా పాటించాలంటూ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 1న ఉద్యోగ ఉపాధ్యాయులు సామూహిక సెలవు తీసుకొని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బి తిరుపతి, వి లక్ష్మీనారాయణ, జి రఘుపతిరావు, కె జనార్దన్, శారద, రమేష్, కిష్టయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలి..

రుద్రంగి: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీసీపీస్ ఈఏ రుద్రంగి మండల అధ్యక్షుడు సాకీర్‌మహ్మద్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంతోపాటు మానాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ కంట్రీబ్యూషన్ పెన్షన్‌స్కీం ఎంప్లాయిస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న సీపీఎస్ ఉద్యోగులు చీకటి దినంగా పాటించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంబాటి శంకర్, గంగధర్, భాస్కర్, దత్తు, పర్శరాం, వనిత, తిరుపతి, కుమార్, సుజాత, స్వాతి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి..

కోనరావుపేట: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీసీపీఎస్‌ఈఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజ్మీరాబిక్‌నాయక్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన శనివారం మాట్లాడుతూ సీపీఎఫ్ఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

వ్యాధుల నివారణకే రుబెల్లా టీకాలు..



టీకాలు వేస్తున్న ఏఎన్ఎమ్‌లు

చందుర్తి : చిన్నారులకు వ్యాధులను నివారించేందుకే రుబెల్లా టీకాలను వేస్తున్నామని జిల్లా టీబీ, లెప్రసీ వైద్యాధికారి సుమన్‌మోహన్ రావు అన్నారు. మండలంలోని రామరావుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 9 నెలల చిన్నారుల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు తప్పకుండా టీకాలను వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

ఘనంగా మథర్‌థెరిస్సా జయంతి..

రుద్రంగి : మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ప్రపంచ శాంతిమాత మథర్‌థెరిస్సా జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మైపాల్‌రెడ్డి, ఇన్‌చార్జి సూర్యకిరణ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోనరావుపేట : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో మథర్‌థెరిస్సా జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఉపాన్యాస పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజ్మీరబిక్‌నాయక్, చంద్రశేకర్, సుల్తాన్‌రాజ్, దర్‌పల్లి శ్రీనివాస్, అనిత తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన గణనాథులు..




చందుర్తిలో పూజలు నిర్వహిస్తున్న లయన్స్‌యూత్ సభ్యులు



వేములవాడలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు



మహాలక్ష్మీ యూత్ ఆధ్వర్యంలో..



సుభాష్‌నగర్‌లో

వేములవాడ : గణేశ్ నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం వేములవాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని వీధి వీధిలోనూ బొజ్జ గణపయ్యలను ప్రతిష్టించారు. యువకులు, పురజనులు, చిన్నలు, పెద్దలు మేళతాళాల మధ్య నృత్యాలు చేస్తూ గణనాథుడి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి మంటపాలలో ప్రతిష్టించారు. ఈ సంవత్సరం సుమారు 120కిపైగా పెద్ద విగ్రహాలను ప్రతిష్టించారు. టీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద, బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత ఆంధ్రా బ్యాంకు కూడలిలో, టీడీపీ ఆధ్వర్యంలో మార్కెట్ ఏరియాలో గణేశ్ విగ్రహాలను ప్రతిష్ఠించారు. గణేశ్ మంటపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. నగర పంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ లక్ష్మిరాజం, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, ఆలయ మాజీ చైర్మన్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గణేశ్ ప్రతిమలు, పూజా సామాగ్రి కొనుగోలు కోసం వచ్చిన వారితో వేములవాడలోని కూరగాయల మార్కెట్ ప్రాంతం శుక్రవారం ఉదయం కిక్కిరిసింది. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేశామని టౌన్ సీఐ ఎ.శ్రీనివాస్ వెల్లడించారు.



పూజలు నిర్వహిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, తదితరులు

వాడవాడలా వెలసిన గణనాథులు..

చందుర్తి : మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీ గణేష్ నవరాత్రోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. వాడవాడలా గణేష్ ప్రతిమలను మండపాలలో ప్రతిష్టించారు. శనివారం పలు వీధులలో వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిప్పని శ్రీనివాస్, సర్పంచ్‌లు గొట్టె ప్రభాకర్, కట్కం మల్లేశం, గడ్డం జ్యోతి-గంగాధర్, అమరబండ శ్రావణ్, దొంగరి భూమయ్య, ఎంపీటీసీలు వట్టెంల కనుకయ్య, మొకిలె దేవేంద్ర, శ్రీనివాస్, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పల్లెల్లో గణపయ్యలు..

వేములవాడ టౌన్ : వేములవాడ రూరల్, అర్బన్ మండలంలోని పల్లెల్లో శుక్రవారం గణపతులు కొలువుధీరాయి. గ్రామాల్లోని యువకులు భారీ విగ్రహాలను ప్రతిష్టించారు. నాంపెల్లి, బోజ్జపల్లి, సంకెపెల్లి, శాత్రాజుపల్లి, కొడుముంజ, రుద్రవరం, అనుపురం, ఆరెపెల్లి, వేములవాడ, తిప్పాపూర్, మారుపాక, మల్లారం, హన్మాజీపేట, లింగంపల్లి, బొల్లారం, వట్టేంల, చెక్కపెల్లి, అచ్చన్నపల్లి, ఎదురుగట్లతో పాటు పలు గ్రామాల్లో విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు. మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో స్వాగతం పలికి కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు.

● **వైభవంగా గణేష్ ఉత్సవాలు ప్రారంభం**

బోయినపల్లి : గణపతి నవరాత్రోత్సవాలు బోయినపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా వివిధ గ్రామాలలోని ఆలయాలు, యువజన కులసంఘాలు, యూత్‌క్లబ్ కార్యాలయాల్లో గణనాథులను ప్రతిష్టింపజేశారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేకపూజలను నిర్వహించారు. బోయినపల్లిలో యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు.

గణపతి నిమజ్జనం కోసం స్థల పరిశీలన



గుడి చెరువు పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

వేములవాడ : గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సెప్టెంబర్ 3న గణేశ్ నిమజ్జనం నిర్వహించాలని వేములవాడ పట్టణ ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్ణయించారు. నగరపంచాయతీ కమిషనర్ శ్రీహరి, వైస్ చైర్మన్ ప్రతాప రామకృష్ణ, పట్టణ సీఐ ఎ.శ్రీనివాస్ తదితరులు శనివారం వేములవాడ గుడి చెరువును పరిశీలించారు. గుడిచెరువు పూడ్చివేత చేపట్టిన నేపథ్యంలో ప్రస్తుతం తగిన నీటిమట్టం లేకపోవడంతో గణేశ్ నిమజ్జనం ఎక్కడ చేయాలన్న అంశం ప్రశ్నార్థకం కావడంతో చెరువు చుట్టూ పరిశీలించారు. కొత్తగా కాలువ, రిటెయినింగ్ వాల్ నిర్మించడంతో చెరువుకు తూర్పు, ఈశాన్య భాగాన సుమారు ఎనిమిది అడుగుల మేర నీరు ఉన్నట్లు గుర్తించారు. ఇదే ప్రాంతంలో నిమజ్జనం చేయాలని ప్రాథమికంగా నిర్ణయానికి వచ్చారు. 3వ తేదీ గురువారం సాయంత్రం గణేశ్ శోభాయాత్ర అంబేద్కర్ కూడలి నుంచి పార్వతీపురం వైపుకు వెళ్లకుండా శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయం ముందు నుంచి జగిత్యాల బస్టాండ్ వైపుకు సాగుతుంది. అక్కడి నుంచి జగిత్యాల బస్టాండ్ కమాన్ దాటగానే గుడి చెరువు కట్ట వైపుకు మళ్లించి చెరువులో గణపయ్యలను నిమజ్జనం చేస్తారు. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. 28వ తేదీ సోమవారం నిర్వహించే శాంతి కమిటీ సమావేశంలో ఇందుకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. నగరపంచాయతీ ఏఈ నర్సింహస్వామి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవేందర్, కౌన్సిలర్లు జంగం రాజేందర్, గన్నమనేని రామారావు తదితరులు ఏర్పాట్లు పరిశీలించిన వారిలో ఉన్నారు.

రేపు శాంతి కమిటీ సమావేశం

వేములవాడ : సోమవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహిస్తామని సీఐ ఎ.శ్రీనివాస్ తెలిపారు. గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడానికి వీలుగా నిర్వాహకులు, హిందూ, ముస్లిం, క్రిస్టియన్, మత పెద్దలు, ప్రజాప్రతినిధులతో పోలీస్‌స్టేషన్‌లో సమావేశం ఏర్పాటు చేశామని ఆయన వెల్లడించారు.

శ్రీరామ సంఘం కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట : మండలంలోని మామిడిపల్లి గ్రామ శ్రీరామ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తక్కల్ల బాపురెడ్డి, ఉపాధ్యక్షులు కాయితి సత్తయ్య, సెక్రటరీగా చింతలపిల్ల రాఘవరెడ్డి, జాయింట్ సెక్రటరీగా కనుకయ్య, క్యాషియర్ బెదిరె మైపాల్, సలహాదారునిగా చింతలపల్లి సుధర్శన్‌రెడ్డిలను ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్, ఎంపీటిసి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

'దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట..'



భూమి పూజ చేస్తున్న జడ్పీటీసీ

రుద్రంగి : రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధి కోసం పెద్దపీఠ వేస్తోందని జడ్పీటీసీ అంబాటి గంగాధర్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో నియ ఎల్లయ్య కుంట సమీపంలో మడేలయ్య ఆలయ నిర్మాణానికి పడమటి వాడ రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. అనంతరం మండేలయ్యకు ప్రత్యేకపూజలు నిర్వహించి వర్షాలు సమృద్ధిగా కురువాలని రజక సంఘం సభ్యులు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్‌చైర్మన్ గట్ల మీనయ్య, నాయకులు బైరి గంగమల్లయ్య, కర్నవత్తుల దేవేందర్, చెలుకల తిరుపతి, కంటె రెడ్డి, మోతె నర్సయ్య, కెసిరెడ్డి నర్సారెడ్డి, కొమిరె శంకర్, రజక అద్యక్షుడు లింగంపల్లి నామాల పెద్దనర్సయ్య, నాయకులు లక్ష్మీరాజం, రాజయ్య, భూమయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
సిరిసిల్ల/వేములవాడ
ఆదివారం 27 ఆగస్టు 2017

నేడు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

ఇల్లంతకుంట: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు టీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు గొడుగు తిరుపతి, మీడియాసెల్ ఇంచార్జ్ మీసరగండ్ల అనీల్‌కుమార్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రహీంఖాన్‌పేట, పెద్దలింగాపూర్, రేపాక, అనంతగిరి గ్రామాల్లో కార్యక్రమాలు ఉంటాయన్నారు.

మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు హజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

ప్రజాభిప్రాయ సేకరణకు తరలిన నాయకులు

ఇల్లంతకుంట: కాళేశ్వరం ప్రాజెక్టుపై చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణకు మండంలోని పలు గ్రామాల నాయకులు, రైతులు శనివారం తరలివెళ్ళారు. జిల్లాలోని గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రాజెక్టు నిర్మాణం వల్ల మండలానికి జరిగే ప్రయోజనాలను సమావేశం దృష్టికి తీసుకు వెళ్లినట్లు జడ్పీటీసీ సిద్దం వేణు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల మండలంలో సుమారు 40వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉదని, వ్యవసాయ దిగుబడులు పెరిగే అవకాశాలు ఉన్నాయనే వివరాలతో వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. వెళ్లిన వారిలో ఎంపీపీ అయిలయ్య, జడ్పీటీసీ సిద్దం వేణు, సెస్ డైరెక్టర్ రమణారెడ్డి, టీఆర్ఎస్ అధ్యక్షుడు గొడుగు తిరుపతి, నాయకులు మీసరగండ్ల అనీల్‌కుమార్, కొయ్యడ భాస్కర్, మామిడి సంజీవ్, గుండ వెంకటేశం, మల్లెంకి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

'తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి'


తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

వీర్నపల్లి: తెలంగాణ విమోచన దినం సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ వీర్నపల్లి మండల బీజేపీ, బీజేవైఎం నాయకులు శనివారం స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు బొడ మల్లేశం, బీజేవైఎం మండల శాఖ అధ్యక్షుడు జజ్జర నాగరాజు, నాయకులు పోతారం లింబాద్రి, సామల్ల హన్మయ్య, బరిగెల క్రిష్ణ, బాజిరెడ్డిమహేందర్‌రెడ్డి, భగవంతం, మహేశ్, లకావత్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి..

● రాష్ట్ర ప్రతినిధి శ్రీలక్ష్మి

ఎల్లారెడ్డిపేట: రాష్ట్రంలోని రజకులందరిని ఎస్సీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర రజక సంఘం ప్రతినిధి శ్రీలక్ష్మి డిమాండ్ చేశారు. రజకులందరిని ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆమె చేపట్టిన పాదయాత్ర శనివారం ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గొల్లపల్లి మీదుగా వీర్నపల్లికి చేరింది. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేటలో శ్రీలక్ష్మి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించింది.

అనంతరం అమె మాట్లాడుతూ ఇప్పటికే 17 రాష్ట్రాలతో పాటు మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని రజకులను ఎస్సీ జాబితాలో చేర్చడం జరిగిందని, తెలంగాణ ప్రభుత్వం కూడా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో స్థానిక రజక సంఘం నాయకులు కంచర్ల పర్శరాములు, దొమ్మాటి నర్సయ్య, పెద్దూరి కిష్టయ్య, వడ్నాల బాలయ్య, తదితరులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి

● నష్టపరిహారం అందించాలని గ్రామస్థుల డిమాండ్

వేములవాడ టౌన్: మండలంలోని నాంపెల్లి గ్రామ శివారులో శనివారం విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి చెందింది గ్రామస్థులు తెలిపిన ప్రకారం.. నాంపెల్లి అనుబంధ గ్రామమైన శాలరామన్నపల్లికి చెందిన కదురు నర్సయ్యకు చెందిన సుమారు రూ. 50 వేల విలువగల ఎద్దు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందింది. కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లను పచ్చిక మేసేందుకు వెళ్లిన ఎద్దు తాకడంతో మృతి చెందింది. ఎద్దు మృతి చెందడంతో రైతు నర్సయ్య కన్నీరుమున్నీరుగా విలపించాడు. రైతు కుటుంబానికి నష్టపరిహారం అందించాలని నాంపెల్లి సింగిల్ విండో చైర్మన్ నీలం శ్రీనివాస్, సర్పంచ్ అల్లం ఆరోగ్యమ్మ, నాయకులు కాశ శ్రీనివాస్‌లు కోరారు. కాగా రూరల్ సెస్ డైరెక్టర్ జడల శ్రీనివాస్‌యాదవ్ విద్యుత్ వైర్లు వేలాడుతున్న విషయం తెలియదని, వైర్లను వెంటనే సరి చేసి మృతి చెందిన ఎద్దుకు నష్టపరిహారం అందిస్తామని తెలిపారు.

సీపీఎస్ రద్దు చేసేంత వరకు పోరాటం

● ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యచరణ సమితి



గర్జనపల్లిలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు


ముస్తాబాద్‌లో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

సిరిసిల్ల టౌన్: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేంత వరకు పోరాటం కొనసాగుతుందని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) నాయకులు అన్నారు. శనివారం సిరిసిల్ల పట్టణం శివనగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘాల జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సీపీఎస్ రద్దు కోసం ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితిగా ఏర్పడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28 సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తామన్నారు. అదే రోజు ఉపాధ్యాయులు, ఉద్యోగులంతా నల్లా బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని అన్నారు. సెప్టెంబర్ 1నట ఉపాధ్యాయ, ఉద్యోగులంతా మాస్ క్యాజ్‌వల్ సెలవుతో ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్యాచరణ సమితి నాయకులు కందుకూరి దయానంద్, బోయన్నగారి నారాయణ, పాతూరి మహేందర్‌రెడ్డి, పీ వెంకటేశ్వర్లు, సజ్జనం శ్రీనివాస్, ఆనందారావు, ఎస్ గంగాధర్, ఆర్ వేణుమాధవ్, మార్వాడి గంగరాజు, అంబటి రమేష్, భూక్య హాజు, హజ్మీరా మదన్‌లాల్, వోకం సతీష్, యాద రవి, సునిల్, భాస్కర్, శర్మన్‌నాయక్, పి వాసుదేవరావు, రాచర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ఇల్లంతకుంటలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

చీకటి దినం పోస్టర్ ఆవిష్కరణ

వీర్నపల్లి: తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయిాస్ అసోసియేషన్, తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ సంయుక్తంగా వీర్నపల్లి మండలం గర్జనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం చీకటి దినం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 1, 2004న అమలులోకి వచ్చిన సీపీఎస్ విధానాన్ని వద్దంటూ నిరసన తెలిపే కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 1ని చీకటి దినంగా పరిగణిస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రాలలోని కలెక్టరేట్ల ఎదుట నిరసన కార్యక్రమాలతో పాటు మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ నాయకులు మల్లికార్జున్, సంజీవ్, లక్ష్మన్‌రావు, సుజాత, కదిరె శ్రీనివాస్, వేణుగోపాల్, సంతోష్‌రెడ్డి, శ్యామల, సునీత, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్‌లో..

ముస్తాబాద్: పాత పెన్షన్ పునరుద్దరణే ధ్యేయంగా ఉద్యమం కొనగసాగుతుందని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్నగారి హరికృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. 1వ తేదీన హైదరాబాద్‌లోని బోడుప్పల్‌లో నిర్వహించ తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహ అధ్యక్షుడు రామంచ రవీందర్, తిరుపతి, వీఆర్వోలు బాపిరెడ్డి, ఎండీ దాదే, బంటు, బండి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంటలో..

ఇల్లంతకుంట: మండలంలోని రేపాక పాఠశాల ఆవరణలో శనివారం మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎస్ సంఘ రాష్ట్ర ప్రధానకార్యదర్శి హన్మాండ్ల భాస్కర్ మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షా 20 వేల మంది ఉద్యోగులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. అనేక దశలలో ఉద్యమాలు చేపట్టిన ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. సెప్టెంబర్ 1న సీపీఎస్ ఉద్యోగులకు చీకటి ధినం అయినందున సెలవుపెట్టి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎస్ సంఘ జిల్లా అధ్యక్షుడు యాద రవి, ఉపాధ్యాయులు సార ఆంజనేయులు, రాణాఫర్వీన్, పూర్ణిమ, శంకరయ్య, తిరుపతిరెడ్డి, శశిధర్, శ్రీనివాస చక్రవర్తి పాల్గొన్నారు.

బహుజనులు రాజకీయంగా ఎదగాలి..

● బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు బాలయ్య


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బాలయ్య

ఎల్లారెడ్డిపేట: బహుజనుల్లో రాజకీయ చైతన్యం రావాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మందాపురం బాలయ్య పిలుపునిచ్చారు. శనివారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రైతు చర్చ మండలిలో చందనగిరి గోపాల్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ బహుజన సమాజాన్ని రాజకీయంగా జాగృతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో కీలకంగా నాయకత్వం వహిస్తూ సహజ వనరులను తన పార్టీకి దోచిపెడుతున్న మంత్రి కేటీ రామారావును ప్రశ్నిస్తే అక్రమ కేసులు, మానసిక వేధింపులను బహుమానంగా ఇస్తున్నారని విమర్శించారు. ఇసుక రవాణాను అడ్డుకున్నందుకే పాలకులకు పాలేర్లుగా మారిన పోలీసులు సామాన్య ప్రజానీకంపై లాఠీల జులుం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. నేరెళ్ల సంఘటనలో ప్రధాన నిందితుడు ఎస్పీని ప్రభుత్వం ఎందుకు కాపాడుతుందని ప్రశ్నించారు. రాచర్ల గొల్లపల్లిలోని ఎస్సీల భూములను గుంజుకునేందకు అధికార పార్టీ నేతలు వారి శక్తియుక్తులను ప్రయోగిస్తున్నారని విమర్శించారు. ఓటు పరమైన చైతన్యంతో బహుజన సమాజ్ పార్టీతో ప్రజలను ఏకం చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్, ఎనగందుల వెంకన్న, పిట్టల భూమేశ్, అంకణి బాను, మల్యాల రమేశ్, వర్దవెళ్లి స్వామిగౌడ్, చాకలి రమేశ్, జంగం నరేశ్, లింపల్లి మధుకర్, లక్ష్మన్, అశోక్, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకు ముందు మండల కేంద్రంలో బీఎస్పీ కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం 30న ఇంటర్వ్యూలు

ఇల్లంతకుంట: మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 30న లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సంధ్యారాణి తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారు మాత్రమే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మాతృశ్రీ గార్డెన్‌లో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యపకులు మురళి, దేవయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో..

ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

● విధులకు వెళుతూ తుపాకీతో కాల్చుకున్న చంద్రయ్య.. ● డిప్రెషన్‌తోనే ఆత్మహత్య.. పోలీసు కమిషనర్





చంద్రయ్య, మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఐజీ రవివర్మ..ఇన్‌సెట్‌లో చంద్రయ్యగౌడ్(ఫైల్)..రోధిస్తున్న భార్య, కుటుంబ సభ్యులు

కరీంనగర్ క్రైం : కరీంనగర్ పోలీసు హెడ్‌క్వార్టర్స్ నిత్యం పోలీసుపహారాలో ఉంటుంది. చీమ చిటుక్కుమన్నా అప్రమత్తమయ్యే పోలీసులు ఒక్కసారిగా తుపాకీ పేలిన శబ్దం వినపడింది.. ఉలిక్కిపడిన పోలీసు అధికారులు, సిబ్బంది తేరుకునేలోపు పక్కనే రక్తపుమడుగులో ఏఆర్ కానిస్టేబుల్ చంద్రయ్య పడిఉన్నాడు. పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో ఆర్మ్‌డ్ రిజర్వు ఫోర్స్ (ఏఆర్) విభాగానికి చెందిన కానిస్టేబుల్ దూలం చంద్రయ్యగౌడ్ (44) తుపాకితో కా ల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

కరీంనగర్ జైలులోని ఖైదీలను ఆసుపత్రికి తీసుకు వెళ్లేందుకు ఎస్కార్ట్ విధులకు హాజరయ్యేందుకు ఆయుధాగారం(బెల్‌ఆఫ్‌ఆర్మ్స్) నుంచి తుపాకిని తీసుకున్న వెంటనే ఆయుధాగారం వెనుకవైపున ఉన్న తన బైక్ వద్దకు వెళ్లిన చంద్రయ్య నోటిలో తు పాకి పెట్టుకుని కాల్చుకున్నాడు. దవడ భాగం నుంచి వెళ్లిన తూటా తల వెనుకభాగంలో నుంచి బయటకు వచ్చింది. తుపాకీలో 20 రౌండ్లు తూటాలు ఉండగా ఒక రౌండ్ మాత్రమే ఫైర్ అయింది. అప్ప డే తుపాకి తీసుకున్న చంద్రయ్యకు తుపాకి శుభ్రం చేయాల్సిన అవసరంలేదు. తుపాకిని 'కాక్' చేయకుండా తూటాలు బయటకు రావు. ఇటువంటి సందర్భంలో మిస్‌ఫైర్ అయ్యే అవకాశం లేదని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. చంద్రయ్య తుపాకితో కాల్చుకున్న సమయంలో ఒక కానిస్టేబుల్, మరొక హోంగార్డులు ప్రత్యక్షంగా చూశారు. వారు అక్కడికి వేళ్లే సరికే చంద్రయ్య రక్తపుమడుగులో ప్రాణాలు విడిచాడు. మృతదేహానికి మీటర్ దూరంలో ఖాళీ తూటా పడింది. తుపాకి పేలిన శబ్దంతో హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న పోలీసులందకు ఒక్కసారిగా సంఘటనా స్థలానికి చేరుకుని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అధికారుల సూచనలతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చంద్రయ్య ఆత్మహత్యకు స్పష్టమైన కారణాలు తెలియరావటంలేదు. చంద్రయ్యకు ఆర్థిక ఇబ్బందులు ఏమీలేవని తెలిసింది. విధులకు హాజరయ్యేందుకు రాంనగర్‌లోని ఇంటి నుంచి వెళ్లిన చంద్రయ్య ప్రమాదవశాత్తు ఎస్ఎల్ఆర్ మిస్‌ఫైర్‌తో మృతి చెందాడని అతడి భార్య కృష్ణ వేణి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నది. సంఘటనా స్థలాన్ని కరీంనగర్ డీఐజీ సి రవివర్మ, పోలీసు కమిషనర్ విబి కబలాసన్‌రెడ్డి పరిశీలించారు. చంద్రయ్య మృతదేహానికి పంచనామా, పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. చంద్రయ్య కొంత కాలంగా డిప్రెషన్‌కులోనయ్యాడని, చికిత్సకూడా తీసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు కమిషనర్ తెలిపారు. ఆరేళ్లుగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో పనిచేసి ఆగస్టు 1వ తేదీన తిరిగి పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లోని ఏఆర్ విభాగంలో రిపోర్ట్ చేశాడని తెలిపారు. విజిలెన్స్ విభాగంలో పనిచేసిన సమయంలో ఇసుకదందాలో తలదూర్చినట్లు స్థానికుల నుంచి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందగా దీనిపై శాఖాపరంగా విచారణ జరగుతున్నట్లు తెలిసింది. ఈ విషయమై విజిలెన్స్ ఏఎస్పీ వెంకటరెడ్డిని అడగగా అటువంటిదేమి లేదని తెలిపారు. చంద్రయ్యకు భార్య కొడుకు రాహుల్, కూతురు రవినలుండగా కొడుకు, కూతుళ్లు ఇద్దరు ఇంజనీరింగ్ చదువుతున్నారు. చంద్రయ్యది కరీంనగర్ మండలం బావుపేట స్వగ్రామం కాగా కరీంనగర్‌లోని రాంనగర్‌లోనే ఇళ్లు నిర్మించుకుని ఇక్కడే నివాసం ఉంటున్నాడు. ఏఆర్ విభాగంలో 1995లో పోలీసు శాఖలో చేరగా అప్పటి నుంచి ఎక్కువ కాలం పాటు డిఐజి, ఎస్పీ, డిఎస్పీలకు గన్‌మన్‌గా విధులు నిర్వహించాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులు తెలిపారు.

● నిమిషాల వ్యవధిలోనే విగతజీవిగా..

విధి నిర్వహణ కోసం అప్పుడే ఇంటి నుంచి బయలుదేరిన చంద్రయ్య అంతలోనే మరణించాడనే విషయాన్ని అతని భార్య, కొడుకు, కూతుర్లతో పాటు తల్లి మల్లమ్మ తట్టుకోలేక పోతున్నారు. ఇంటి వద్ద టిఫిన్ పూర్తి చేసి విధులకు వెళుతున్నట్లు చెప్పిన చంద్రయ్య బయలుదేరిన కొద్ది నిమిషాలకే ప్రాణాలు కోల్పోయాడనే వార్త అందటంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. కానిస్టేబుల్ చంద్రయ్య ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న పోలీసు కమిషనర్ సిరిసిల్ల వెళ్తూ మార్గమద్యం నుంచి కరీంనగర్‌కు బయలుదేరి వచ్చారు.

● 26 రోజుల్లో 6 రోజులు సెలవు....

ఆరేళ్లుగా విజిలెన్స్ విభాగంలో విధులు నిర్వహించిన చంద్రయ్య ఆగస్టు 1వ తేదీ నుంచి ఆర్మ్‌డ్ రిజర్వుఫోర్స్‌కు తిరిగి వచ్చాడు. అప్పటి నుంచి పోలీసుహెడ్‌క్వార్టర్స్‌లోనే విధులు నిర్వహిస్తున్నాడు. గడిచిన 26 రోజుల్లో 6 రోజులు సెలవుపై వెళ్లగా 19 రోజులు మాత్రమే విధులు నిర్వహించాడు. ఇంతలోనే ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితులు బలమైన కారణాలు ఏమై ఉంటాయనేది తెలియటంలేదు. ఈ మద్య కాలంలో కొంత మూడీగా ఉంటున్నాడని చంద్రయ్య స్నేహితులు చెబుతున్నారు.

● ఆధారాలు సేకరించిన క్లూస్‌టీం...

చంద్రయ్య మృతదేహం వద్ద క్లూస్‌టీం ఆధారాలను సేకరించింది. చంద్రయ్య వేలిల ముద్రలతోపాటు, ఎస్ఎల్ఆర్ తుపాకిపైన ఉన్న వేలి ముద్రలు, తూటా పేలిన సమయంలో వెలువడిన గన్‌పౌడర్ ఆనవాళ్లను సేకరించి బధ్రపరిచారు. ఎస్ఎల్ఆర్(సెల్ఫ్ లోడింగ్ రైఫిల్)ను సీజ్ చేశారు. సెల్‌ఫోన్ లాక్ చేసి ఉండటంతో చివరి కాల్ ఎవరికి వెళ్లిందనేది తెలియలేదు. సెల్‌ఫోన్‌ను కూడా సీజ్ చేశారు. ఘటనాస్థలంలో సేకరించిన ఆధారాలతోపాటు తుపాకిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించనున్నారు. అనంతరం చంద్రయ్య మృతదేహన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చూరికి తరలించారు.

● బావుపేటలో అంత్యక్రియలు...

చంద్రయ్య స్వగ్రామం బావుపేటలో శనివారం సాయంత్రం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు గ్రామస్థులు, స్నేహితులు, పోలీసులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కరీంనగర్ ఏఆర్ ఆర్ఐ గంగాధర్, ఆర్ఎస్ఐలు చంద్రయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ప్రబలుతున్న విషజ్వరాలు

ఇద్దరు మృతి...



ఏఎన్ఎంను అడిగి తెలుసుకుంటున్న విజయరమణరావు

సుల్తానాబాద్: మండలంలోని నారాయణపూర్ అనుబంధ గ్రామమైన కొత్తపేటలో విషజ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారు. గత పదిహేను రోజులుగా గ్రామంలో జ్వరాల బాధితులు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. వీరికి స్థానికంగా ఎ లాంటి వైద్యసదుపాయం అం దడం లేదు. దళిత వాడలో జ్వరాల ఉదృతి ఎక్కువగా ఉంది. గత నాలుగు రోజుల క్రి తం కల్లెపల్లి రాజమ్మ, జంగం లక్ష్మి అనే ఇద్దరు మహిళలు విషజ్వరాలతో మృతిచెందారని గ్రామస్తులు తెలిపారు. అలాగే మృతిచెందిన జంగం భూమక్క కూడా కరీంనగర్ ఆసుపత్రిలో బాధపడుతూ చికిత్స పొందుతుంది. గ్రామంలో కల్లెపల్లి లక్ష్మయ్య, కల్లెపల్లి రాజయ్యతోపాటు పది మంది జ్వరంతో బాధపడుతున్నారు. మరొకరు కూడా తీవ్ర అస్వస్థతకు గురై కరీంనగర్‌లో చికిత్స పొందుతున్నారని వారు తెలిపారు. గురువారం విషజ్వరాల ఉదంతం వెలుగు చూడగా శనివారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయరమణరావు కొత్తపేటకు చేరుకుని బాధితులను పరామర్శించారు. ఈ నేపథ్యంలో శనివారం రోజే పలువురు ఏఎన్ఎంలు, డాక్టర్లు కొత్తపేటకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించి చికిత్సలు అందిస్తున్నారు.

మృతులకు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయరమణరావు

పదిరోజులుగా కాలనీకి చెందిన ప్రజలు విషజ్వరాలతో అస్వస్థతకు లోనై బాదపడుతున్న ఇద్దరు మహిళలు విషజ్వరాలతో మృతిచెందినా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయరమణరావు విమర్శించారు. కొత్తపేటలో దళిత, బీసీ కాలనీలో శనివారం ఆయన పర్యటించారు. జ్వరాల మూలంగా మృతిచెందిన కల్లెపల్లి రాజమ్మ, జంగం లక్ష్మి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. జ్వరాలతో బాధపడుతూ ఇద్దరు మహిళలు మృతిచెందారని వీరికి ప్రభుత్వం 5 లక్షల ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ రాములు, కిషోర్‌కుమార్, పాల్గొన్నారు.

బ్యాంక్ మేనేజర్‌నంటూ టోకరా..

ఎటీఎం నుంచి రూ. 18వేల డ్రా

మల్యాల : ' హలో నేను బ్యాంక్ మేనేజర్‌ను.. మీ ఏటీఎం కార్డు గడువు ముగుస్తుంది. కార్డు వివరాలు చెబితే పునరుద్ధరిస్తాం'..అంటూ ఓ ప్రభుత్వ ఉద్యోగికి ఫోన్ చేసి ఎంచక్కా రూ. 18వేలు డ్రా చేసుకున్నాడు. మల్యాల మండలం నూకపెల్లి వీఆర్‌వోగా పనిచేస్తున్న మొగిలయ్యకు శుక్రవారం ఓ వ్యక్తి తాను బ్యాంక్ మేనేజర్‌నంటూ ఫోన్ చేశాడు. ఏటీఎం కార్డు గడువు ముగుస్తుందని కార్డు వివరాలు చెబితే పునరుద్ధరిస్తామని చెప్పాడు. దీంతో మొగిలయ్య ఏటీఎం కార్డుకు ఇరువైపులా ఉన్న నెంబర్లు చెప్పాడు. చెప్పిన కాసేపటికి ఓటీపీ వచ్చింది. పాస్‌వర్డ్ చెబుతామని వీఆర్‌వో ఫోన్ చేస్తే రిసీవ్ చేసుకోకుండా, తిరిగి తన ఫోన్ ద్వారా ఓటీపీ నెంబర్ తీసుకున్నాడు. అంతలోనే రూ. 18వేలు బ్యాంక్ ఖాతా నుంచి మూడుసార్లు విత్‌డ్రా చేసినట్లు మెసేజ్ వచ్చింది. దీంతో మొగిలయ్య నిర్ఘాంతపోయాడు. వెంటనే విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లాడు. తనకు వచ్చిన ఫోన్‌కు మళ్లీ ట్రై చేయగా అది పనిచేయకపోవడంతో మోసపోయానని గుర్తించాడు.

పోలీసులమంటూ మోసం

మత్తుమందు చల్లి బంగారుగొలుసు అపహరణ

జగిత్యాల టౌన్ : నడుచుకుంటూ వెళ్తున్న ఓ వృద్ధురాలు వద్దకు ఓ గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చారు. తాము పోలీసులమంటూ మాటలు కలిపారు. దొంగలు బాగా ఉన్నారని, మెడలో ఉన్న బంగారుగొలుసు తీసి దాచిపెట్టుకో అంటూ చెప్పారు. ఇంతలోనే ఒక్కసారిగా వృద్ధురాలిపై మత్తులాంటి పదార్థాలను చల్లి 4తులాల బంగారుగొలుసును అపహరించారు. మల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి పీసు నర్సవ్వ తన కూతురు స్వగ్రామమైన జగిత్యాల మండలంలోని మోతె గ్రామానికి వచ్చేందుకు జగిత్యాలకు చేరుకుంది. జగిత్యాల బస్టాండ్ నుంచి తహసీల్ చౌరస్తా వరకు ఆటోలో దిగి తన కూతురు సత్తవ్వ కోసం జంబిగద్దె వైపు వెళ్లింది. వృద్ధురాలిని అనుసరించిన గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి వృద్ధురాలి మెడలోంచి 4తులాల బంగారుగొలుసును అపహరించుకుపోయారు. మత్తులో నుంచి తేరుకున్న వృద్ధురాలు చోరి జరిగిన విషయం గమనించి లబోదిబోమంది. దీంతో బాధితురాలు పట్టణ పోలీసులను ఆశ్రయించి జరిగిన విషయాన్ని వెల్లడించింది. టౌన్ సీఐ ప్రకాశ్ సీసీ కెమెరాల ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

డీసీపీ వాఖ్యలపై ముగిసిన విచారణ

కరీంనగర్ లీగల్: హైకోర్టు పట్ల అనుచిత వాఖ్యలు చేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై హైకోర్టు ఆదేశాలతో విచారణ చేపట్టిన జిల్లా జడ్జి పార్థసారధి శనివారం విచారణపూర్తి చేశారు. పెద్దపల్లి డీసీపీ విజయేందర్‌రెడ్డి హైకోర్టు పట్ల అనుచిత వాఖ్యలు చేసినట్లు న్యా యవాది నాగమని, కిషన్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారించిన హైకోర్టు దీనిపై విచారణ జరిపి రెండు నెలల్లో రిపోర్టు పంపించాలని జడ్జికి ఆదేశాలు ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలతో ప్రతివాది డీసీపీతో పాటు పిటిషనర్లు నాగమణి, కిషన్‌రావు, తదితరులకు గత నెల 29న హాజరు కావాలని నోటీసులు జారీచేశారు. వారు హజరుకాగా మొదటి విడత ఆ రోజు ప్రారంభించారు. నాలుగు విడతులుగా విచారణ చేపట్టిన జడ్జి పిటిషనర్ల తరుపున 5గురిని విచారించగా ప్రతివాది డీసీపీ తరపున అయిన సహ 4గురి విచారణ శనివారం పూర్తి చేశారు. డీసీపీతో పాటు మిగతా ముగ్గురి, వాంగ్మూలం స్వీకరించిన జడ్జి వారిని క్రాస్ ఎగ్జామినేషన్ పిటిషనర్లు చేయాల్సి ఉండగా పిటిషనర్ నాగమణి హాజరుకాలేక పోతున్నట్లు పిటిషన్ దాఖలు చేయించినా జడ్జి విచారణ నేటితో పూర్తి చేశారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురి ఆత్మహత్య

కోల్‌సిటీ: గోదావరిఖని గాంధీ నగర్‌లో గురువారం రమేష్ అనే వ్యక్తి జీవితంపై విరక్తి చెంది నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రమేష్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా గాయాలు నయం కాకపోవడంతో మనస్థాపానికి గురైన రమేష్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో నిద్రమాత్రలు మింగాడు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే రమేష్ మృతి చెందాడని వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రమేష్ మృతదేహం

కొడుకు మృతిని జీర్ణించుకోలేక..

యైటింక్లయిన్‌కాలనీ: కన్న కొడుకు మృతిని జీర్ణించుకోలేక ఓవృద్ధురాలు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం రాత్రి కాలనీలో చోటుచేసుకున్నది. వెంకట్రావ్‌పల్లె కేకేనగర్‌లో నివసించే పూసాల రాజమ్మ(65) శుక్రవారం రాత్రి ఇంటివెనక పందిరికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. రాజమ్మ ఇద్దరు కుమారుల్లో చిన్న కుమారుడు తిరుపతి హైద్రాబాద్‌లో జులై 7న ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకు మరణాన్ని జీర్ణించుకోలేని రాజమ్మ శుక్రవారం ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. మృతురాలి పెద్ద కొడుకు సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వెంకటేశ్వర్ తెలిపారు.

ఉద్యోగం రావడం లేదని..

అంతర్గాం: అయోధ్యనగర్‌కు చెందిన ముల్కాళ్ల సంతోష్(25) రామగుండం పట్టణ బీ కాలనీ ఎన్‌టీపీసీ పంప్‌హౌస్‌లో పడి ఆత్మహత్య చేసుకున్నాడ శనివారం రామగుండం ఎస్ఐ రవీందర తెలిపారు. బీటెక్ పూర్తి చేసిన సంతోష్ ఉద్యోగం రావడం లేదని శుక్రవారం ఇంటి నుంచి వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడని, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

సంక్షోభంలో గ్రానైట్ పరిశ్రమ

● తగ్గిన రూ.100 కోట్ల వ్యాపారం

(ఆంధ్రజ్యోతిప్రతినిధి, కరీంనగర్)

ఒక వైపు ఇండోచైనా సరిహద్దులో కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు, మరోవైపు నవంబర్‌లో చైనాలో జరుగనున్న బ్రిక్స్ సదస్సు, ఇంకోవైపు జీఎస్టీ పోటుతో జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోతున్నది. ఇప్పటికే నెలకు వంద కోట్ల మేరకు ఎగుమతులు తగ్గడంతో 40 క్వారీలు మూతపడిపోయాయి. మరికొన్ని క్వారీలు త్వరలో మూతపడడానికి సిద్ధంగా ఉన్నాయి. గ్రానైట్ క్వారీలే కాకుండా వీటి ఆధారంగా నడిచే పాలీషింగ్ ఫ్యాక్టరీలు కూడా సంక్షోభంలో కూరుకుపోతున్నాయి. పాలీష్ చేసిన గ్రానైట్ టైల్స్‌పై 28 శాతం జీఎస్టీ విధించడంతో ఆ పరిశ్రమ మూతదిశగా అడుగులు వేస్తున్నది. గ్రానైట్ వ్యాపారం సంక్షోభంలో పడిపోవడంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది కార్మికులు ఉపాధికోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయి.

● 40 క్వారీల మూత..

40 క్వారీలు మూత పడడంతో ఇప్పటికే 3,500 మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. పరోక్షంగా మరో 6వేల మందికిపైగా ఉపాధికి దూరమయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 350 గ్రానైట్ క్వారీలుండగా ప్రధానంగా 140 క్వారీలు బాగా పనిచేస్తూ చైనాకు ఎగుమతి చేసే వారు. ప్రతి నెలా సుమారు 70వేల క్యూబిక్ మీటర్ల గ్రానైట్ రాయిని ఎగుమతి చేసి 140 కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహించే వారు. ఈ వ్యాపారంపై ప్రభుత్వానికి కోట్లలో ఆదాయం సమకూరేది. ప్రస్తుతం 40 క్వారీలు మూతపడగా మరో 30 క్వారీలు అదేబాటలో ఉండడంతో సుమారు 100 కోట్ల వ్యాపారం తగ్గిపోయింది. 20 నుంచి 30 వేల క్యూబిక్ మీటర్ల రాయి మాత్రమే ఇప్పుడు ఇక్కడి నుంచి ఎగుమతి అవుతున్నది.

● బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో..

ఎగుమతులు తగ్గిపోవడానికి ప్రధాన కారణం నవంబర్‌లో చైనాలోని షామిన్ నగరంలో జరుగనున్న బ్రిక్స్ సదస్సు. బ్రిటీష్, రష్యా, ఇండియా, చైనా, కొరియా, సౌత్‌ఆఫ్రికా దేశాలు సభ్యులుగా ఉన్న బ్రిక్స్ ఉమ్మడి ఆర్థిక ఏజెండాపై నవంబర్‌లో సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. ఆ సదస్సు కోసం చైనా ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించింది. వివిధ దేశాల నేతలు, ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యావరణ సమస్య ఎదురుకాకుండా చూసేందుకు చైనాలో ఉన్న సుమారు 30వేల గ్రానైట్ ఫ్యాక్టరీలపై ఆంక్షలు విధించారని సమాచారం. రాత్రి పూట కొన్ని గంటలు మాత్రమే యూనిట్లు పనిచేస్తుండడంతో గ్రానైట్ దిమ్మెల వినియోగం తగ్గి చైనా నుంచి కొనుగోలుదారులు జిల్లాకు రావడం లేదు. దీంతో ఇక్కడ ఎగుమతులు తగ్గాయి. మరోవైపు ఇండో చైనా సరిహద్దులో యుద్ధ మేఘాలు కమ్ముకుంటుండడం కూడా గ్రానైట్ పరిశ్రమపై ప్రభావం చూపిస్తున్నది. ఎప్పుడు యుద్ధం ప్రకటన వచ్చి ఇరుదేశాల మధ్య సంబంధాలు చిక్కుల్లో పడుతాయోనని కొనుగోలుదారులు రాకపోవడం, వచ్చినా ఎగుమతులు చేసేందుకు ఆయా సంస్థలు వెనుకంజ వేస్తుండడం కూడా వ్యాపారం తగ్గిపోవడానికి కారణమవుతున్నది. గ్రానైట్ పరిశ్రమపై ఉన్న జీఎస్‌టీని 14.5శాతం నుంచి 17శాతానికి పెంచడం కూడా కొంత మేరకు వ్యాపారం తగ్గిందని భావిస్తున్నారు.



గ్రానైట్ క్వారీ

● మూసివేత దిశగా పాలీషింగ్ యూనిట్లు..

గ్రానైట్ పరిశ్రమ ఆధారంగా జిల్లాలో గ్రానైట్ పాలీషింగ్ యూనిట్లు పెద్ద సంఖ్యలో నెల కొల్పారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 160 పాలీషింగ్ ఫ్యాక్టరీలు ప్రతి నెలా 45 నుంచి 50 కోట్ల రూపాయల వ్యాపారం చేసేవి. గ్రానైట్ క్వారీల నుంచి కొనుగోలు చేసిన దిమ్మెలను ఇక్కడే కటింగ్, పాలీషింగ్ చేసి తెలంగాణలో విక్రయించడమే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతి చేసేవి. ఒక్కో ఫ్యాక్టరీ నెలకు 5వేల చదరపు ఫీట్ల చొప్పున టైల్స్ ఉత్పత్తి చే సేవి. 80 లక్షల క్యూబిక్ ఫీట్ల టైల్స్ ఇక్కడి నుంచి ఎగుమతి అయ్యేవి. ఇతర రాష్ట్రాలకు పంపే గ్రానైట్ టైల్స్‌పై 2శాతం పన్ను, స్థానికంగా అమ్మే టైల్స్‌పై 14.5శాతం పన్ను వసూలు చేసేవారు. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత అన్నిటిని కలిపి 28 శాతం పన్ను విధించడం ప్రారంభించారు. దీంతో జిల్లాలో గ్రానైట్ పాలీషింగ్ ఫ్యాక్టరీల పరిస్థితి కూడా సంక్షోభంలోకి నెట్టివేసినట్లయింది. పలు ఆందోళనలు చేసి ఢిల్లీకి వెళ్లి మంత్రులను కలిసినా జీఎస్టీ తగ్గించకపోవడంతో పాలీషింగ్ ఫ్యాక్టరీల యజమానులు తమ ఆందోళనలను ఉధృతం చేయాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 1న రాష్ట్రవ్యాప్తంగా గ్రానైట్ పాలీషింగ్ పరిశ్రమలను మూసివేసి బంద్ పాటించాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లో జీఎస్టీపై సమావేశం జరుగనున్నందున ఆ రోజు వరకు అక్కడకు చేరుకునేలా పాదయాత్ర నిర్వహించాలని కూడా పాలీషింగ్ యూనిట్ల యజమానులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జిల్లాలో అటు గ్రానైట్ క్వారీలు, ఇటు గ్రానైట్ పాలీషింగ్ ఫ్యాక్టరీలు సంక్షోభంలో పడిపోవడంతో ప్రత్యక్ష, పరోక్షంగా సుమారు 30వేల మంది ఉపాధికోల్పోయే పరిస్థితులు నెలకొని ఆందోళనకు గురవుతున్నారు.

ఏఈఈ మృతిపై విచారణ



శ్రీకాంత్ మృతిపై విచారిస్తున్న పంచాయతీరాజ్ ఈఎన్‌సీ

మంచిర్యాల రూరల్: పంచాయతీ రాజ్ విభాగంలో క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ దేవి శ్రీకాంత్ మృతికి గల కారణాలపై శనివారం పంచాయతీ రాజ్ ఈఎన్‌సీ(ఇంజనీర్ ఇన్ చీఫ్) సత్యనారాయణరెడ్డి మంచిర్యాల జిల్లా కేంద్రంలో అధికారులతో సమావేశమై విచారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీకాంత్ మృతి దురదృష్టకరమన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సంబంధిత మంత్రితో మాట్లాడి బాధిత కుటుంబీకుల్లో ఒకరికి ఉద్యోగం వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. మృతుడు శ్రీకాంత్ సూసైడ్ నోట్‌లో ఈఈపై ఆరోపణ చేశాడని, చట్టపరంగా విచారణ జరుగుతుందని తెలిపారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ఎండపెల్లి గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబీకులను పరామర్శించినట్లు తెలిపారు. శ్రీకాంత్ మృతిపై శాఖ పరంగా పూర్తి విచారణ జరిపిస్తామని ఈఎన్‌సీ సత్యనారాయణరెడ్డి తెలిపారు. విచారణ ఆదిలాబాద్ ఎస్‌ఈ రమేష్ ఆధ్వర్యంలో జరుగుతుందని నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేశారని తెలిపారు. ఆ విభాగంలోని డీఈ, ఏఈలతో వివరాలు సేకరిస్తున్నామని పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాశిపేట లింగయ్య

కలెక్టరేట్: పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురైన సిరిసిల్ల జిల్లా నేరెళ్ల గ్రామానికి చెందిన దళితుల కుటుంబాలకు ప్రభుత్వం పది లక్షల నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాశిపేట లింగయ్య డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దళిత మోర్చ జిల్లా అధక్షుడు లంక శంకర్ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దళితులపై దాడులు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు. బొంపల్లి ఘటన, నేరెళ్ల ఘటన, మంథని మధుకర్ హత్య లాంటివి అనేకం జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. నేరెళ్ల ఘటనలో ఎస్పీని, ఉన్నత అధికారులను సస్పెండ్ చేయవపోవడంపై మంత్రి కేటీఆర్ హస్తం ఉందని ఆరోపించారు. దళితులపై థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన ఉన్నతాధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్య సభ్యులు కన్నం అంజయ్య, మీస అర్జున్‌రావు, క్యాతం వెంకటరమణ, నాయకులు పిన్నింటిరాజు, కుమ్మరి తిరుపతి, శంకర్, రాజు, కొండల్, పల్లె సదానందం, క్రాంతి, కరుణాకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్య

'శిక్షలు పడకపోవడంతో రెచ్చిపోతున్నారు'..

వెల్గటూర్: దళితులపై గతంలో జరిగిన దాడులకు కారణమైన వారికి శిక్షలు పడకపోవడంతో రెచ్చిపోతున్నారని మాజీ జడ్పీ చైర్మెన్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దుయ్యబట్టారు. నేరెల్ల, మంథనితో పాటు బోనగిరి, పెద్దపెల్లి, నిజామాబాద్ జిల్లాల్లో దళితులపై దాడి చేసిన వారికి ఇప్పటికీ శిక్ష పడలేదని గుర్తుచేశారు. దళిత నియోజకవర్గం ధర్మపురికి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్, ఎంపీ బాల్క సుమన్, మాజీ ఎంపీ ప్రస్తుత రాష్ట్ర సలహాదారు వివేక్ ఉన్నత స్థానాల్లో ఉన్నా, యువ ఇంజనీర్ మృతికి కారణమైన ఈఈ రఘువీరారెడ్డిపై చర్యలు చేపట్టలేకపోతున్నారని విమర్శించారు. సోమవారంలోపు చర్యలు చేపట్టకపోతే మంగళవారం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నం అంజయ్య మాట్లాడుతూ జాతీయ ఎస్సీఎస్టీ కమిటీ మెంబర్ రాములుకు ఫిర్యాదు చేసి శ్రీకాంత్ కుటుంబాన్ని ఆదుకొని, ఈఈపై చర్యలు చేపట్టాలని కోరనున్నట్లు తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి బూతం సారంగపాణి మాట్లాడుతూ ఈఈని సస్పెండ్ చేయాలని, శ్రీకాంత్ కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈఈ రఘువీరా రెడ్డిని ఇప్పటి వరకు శిక్షించకపోవడం ప్రభుత్వ అసమర్థత అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జాడి బాల్ రెడ్డి విమర్శించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ఏకాభిప్రాయం

- నర్మాల వద్దకు భారీగా తరలివచ్చిన రైతులు, ప్రజాప్రతినిధులు
- సజావుగా కాళేశ్వరం ప్రాజెక్ట్ పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణ

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : "కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎలాంటి అభ్యంతరాలు లేవు. ప్రాజెక్ట్‌ల నిర్మాణం పేరిట ప్రజలను మభ్య పెట్టకుండా చిత్తశుద్ధితో పూర్తి చేయాలి. భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం... ఫలహారంగా కాకుండా కడుపు నిండే భోజనంగా ఉండాలని" రైతులు అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణలో అందరూ ఒకే మాటగా ప్రాజెక్ట్ పనులు పూర్తి కావాలని ఎగువ మానేరు వరకు జలకళ తేవాలంటూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్ట్ నిర్మాణంపై రైతుల అభిప్రాయాలను సేకరించడానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నర్మాల ప్రాజెక్ట్ వద్ద శనివారం పర్యావరణ, ప్రజాభిప్రాయ సేకరణను కలెక్టర్ కృష్ణభాస్కర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

ప్రజాభిప్రాయ సేకరణకు జిల్లాలోని సిరిసిల్ల, తంగళ్లపల్లి, ఇల్లంతకుంట, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వేములవాడ, కోనరావుపేట మండలాల్లోని ప్రభావిత గ్రామాలైన చీర్లవంచ, ఒబులాపూర్, వెల్జీపూర్, అనంతారం, తిమ్మాపూర్, సోమారంపేట, అనంతగిరి, రేపాక, గొల్లపల్లి, వెంకట్రావుపల్లి, వల్లంపట్ల, రహీంఖాన్‌పేట, ఇల్లంతకుంట, ముస్కానిపేట, తాళ్లపల్లి, సిరిసిల్ల, ధర్మారం, రాజన్నపేట, తిమ్మాపూర్, సముద్రలింగాపూర్, లక్ష్మీపూర్, నర్మాల, దమ్మన్నపేట గ్రామాలతో పాటు ఇతర ప్రాజెక్ట్‌ల పరిధిలోని రైతులు, ప్రజాప్రతినిధులు తరలివచ్చారు. ఉదయం 11. 10 నిముషాలకు ప్రారంభమైన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం మధ్యాహ్నం 2.30 గంటల వరకు కొనసాగింది. 352 మంది రైతులు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి పేర్లను నమోదు చేసుకున్నారు. ఇందులో 70 మంది తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే అవకాశం కలిగింది. రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ పరిహారం చెల్లింపులో ఉదారంగా ఉండాలని కోరారు.. కాలువల నిర్మాణం జరిగి తమ భూములు సస్యశ్యామలం అవుతున్నాయంటే ఎవరూ అడ్డుపడరన్నారు. పరిహారం చెల్లింపులో జాప్యంపై ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను స్వాగతిస్తున్నామని అందరూ ఏకాభిప్రాయంగా చెప్పారు.


కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న యువకులు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 13 మండలాల్లో 2 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చి సస్యశ్యామలం అవుతుండడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. కానీ ప్రజలను మభ్య పెట్టవద్దని... ప్రాజెక్ట్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామం నుంచి వచ్చిన రైతులు ఇలా దూరంగా ప్రజాభిప్రాయ సేకరణ పెట్టడంపై అభ్యంతరం తెలిపారు. మాగ్రామంలోనే 3500 ఎకరాల భూములు పోతున్నాయని, గుట్టలు పోతున్నాయని పర్యావరణానికి కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని అక్కడే ప్రజాభిప్రాయ సేకరణ పెట్టిఉండాలని పేర్కొన్నారు.

ప్రతిపక్ష నేతల ఆందోళన

ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుండగా గంభీరావుపేట మండలానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు కట్కం శ్రీధర్, మండల అధ్యక్షుడు ఎగదండి స్వామి, టీడీపీ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఇంబాజోల్‌ఖాన్‌లతో పాటు పది మంది ప్రతిపక్ష నాయకులు కలెక్టర్‌కు పరిహారంపై వినతి ప్రతం అందించడానికి వేదిక వద్దకు వస్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని ప్రజాభిప్రాయ సేకరణ పూర్తయిన తర్వాత వదిలిపెట్టారు. దీనికి ప్రతిపక్ష నాయకులు నిరసనలు తెలిపారు. తాము కేవలం నిర్వాసితులకు 2013 జీవో ప్రకారం పరిహారం కోరడానికి మాత్రమే వచ్చామని అభిప్రాయం తెలుపకుండా ఏకపక్షంగా వ్యవహరించడంపై నిరసన వ్యక్తం చేశారు.

టెస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను స్వాగతిస్తున్నామని రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను చేపట్టాడని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిన సాగునీటి ప్రాజెక్ట్ అని కొనియాడారు. గోదావరి దిగువన మేడిగడ్డ వద్ద ప్రాజెక్ట్ నిర్మించడం వల్ల రాష్ట్రంలో 13 జిల్లాల రైతాంగానికి 18.26 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2 లక్షల ఎకరాలకు పైగా సాగునీరు అందడమే కాకుండా జిల్లా అంతా సస్యశ్యామలం అవుతుందని అన్నారు. భూగర్భ జలాలు పెరుగుతాయని పేర్కొన్నారు.

సెస్ ఛైర్మన్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సామల పావని, జడ్పీటీసీలు తోట ఆగయ్య, శరత్‌రావు, సిద్ధం వేణు, లచ్చిరెడ్డి, గంగాధర్, అన్నపూర్ణ, మాజీ జడ్పీటీసీ నర్సాగౌడ్, ఎంపీపీలు అక్కరాజు శ్రీనివాస్, లక్ష్మీ, గంగసాయవ్వ, మార్కెట్ కమిటీ ఛైర్మన్‌లు జిందం చక్రపాణి, అంజయ్య, అందె సుభాష్, సుతారి సంపూర్ణ, మాజీ ఎంపీపీ గోపాల్, సెస్ మాజీ ఛైర్మన్ చిక్కాల రామారావు, సెస్ వైస్‌ఛైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్, మాజీ వైస్‌ఛైర్మన్ గూడూరి ప్రవీణ్, మాజీ ఛైర్మన్ గడ్డం నర్సయ్య, వెంకటనర్సింగరావు, సర్పంచ్‌లు, సెస్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తాం

- జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్

కాళేశ్వరం ప్రాజెక్ట్ కాలువల నిర్మాణంపై చేపట్టిన ప్రజాభిప్రాయంలో అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని కలెక్టర్ కృష్ణభాస్కర్ అన్నారు. పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణపై ప్రతి అంశాన్ని వీడియో రికార్డింగ్ చేశామని ఎవరైనా ఎప్పుడైనా చూసుకోవచ్చని అన్నారు. ప్రజాభిప్రాయం నివేదికను ప్రభుత్వానికి..., కాలుష్య నియంత్రణ మండలికి పంపిస్తామన్నారు. సజావుగా ప్రజాభిప్రాయ సేకరణ జరిగిందని అందరి అభిప్రాయాలు తీసుకున్నామని ప్రకటించారు. ప్రజలు వ్యక్తం చేసిన సందేహాలు, అభ్యంతరాలు నివేదికలో పొందుపరుస్తామని పేర్కొన్నారు. ప్రజలు లేవనేత్తిన ప్రశ్నలన్నింటికి సమాధానాలను కూడా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌భాషా, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీవో పాండురంగ, కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎస్ఈ వేణు, వెంకటరాముడు, ఈఈలు బుచ్చిరెడ్డి, శ్రీధర్, ఈపీటీఆర్డీ ప్రతినిధి కవిత, షాహెదా భేగం, రాము, సుప్రియ నాయక్, పీసీబీ ఆర్వో రవిదాస్, ఏఈ లక్ష్మణ్‌ప్రసాద్, పాల్గొన్నారు.

రైతులు కాదు... గులాబీ నేతలదే జోరు

కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో పర్యావరణ సమతుల్యంపై రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించడానికి ఏర్పాటు చేసిన వేదికలో రైతుల కంటే గులాబీ నేతలు, ప్రజాప్రతినిధుల వాణి మాత్రమే ఎక్కువగా వినిపించింది. టీఆర్ఎస్ అభినందన సభగా మారిందనే విమర్శలు వచ్చాయి. సిరిసిల్ల జిల్లాలోని ప్రజాప్రతినిధులు, చివరకు ప్రజాప్రతినిధుల భర్తలు, తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం విశేషం. 352 మంది రైతులు, ప్రజాప్రతినిధులు అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి పేర్లను నమోదు చేసుకుంటే టీఆర్ఎస్‌కు చెందిన నాయకులే మాట్లాడడం గమనార్హం. అభిప్రాయాలను వ్యక్తం చేద్దామని వచ్చిన, టీడీపీ, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను పోలీసులు అదుపులోకి తీసుకొని కార్యక్రమం ముగిసిన తర్వాత వదిలిపెట్టడంపై పలు విమర్శలు వచ్చాయి.

ప్రజాభిప్రాయ సేకరణ సభలో గలాటా

- ప్రతిపక్ష నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

గంభీరావుపేట : గంభీరావుపేట మండలం నర్మాల ఎగువమానేరు వద్ద శనివారం ఏర్పాటు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణ సభలో కొద్దిసేపు గలాట ఏర్పడింది. ప్రజాభిప్రాయ సేకరణ కోసం కలెక్టర్ కృష్ణ భాస్కర్ ఓ వైపు ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్న సమయంలో కాంగ్రెస్, టీడీపీ నాయకులకు, పోలీసుల మధ్య వివాదం ఏర్పడింది. దీంతో సభలో ఉన్న వారంతా అవాక్కయ్యారు.. పోలీస్‌లకు, ప్రతపక్ష నేతల మధ్య వాదోపవాదాలు జరుగుతున్నాయి. తాము కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీపై వినతిపత్రం ఇచ్చేందుకు వస్తే సభ స్థలికి రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని కాంగ్రెస్, టీడీపీ నాయకులు ఆరోపించారు. తమ అభిప్రాయాన్ని వెళ్లడించేందుకు రావడం తప్పా అంటూ ప్రశ్నించారు. ఇదెక్కడి దౌర్జన్యమంటూ పోలీస్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజలకు అనుకూలంగా పనిచేయాల్సిన పోలీస్‌లు ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపిస్తూ నినాదాలు చేశారు. దీంతో సభకు అంతరాయం జరిగే అవకాశం ఉందని భావించినా పోలీస్‌లు ప్రతిపక్ష నాయకులను బలవంతంగా వారి వాహనాల్లో ఎక్కించారు. వాహనాల్లో తరలిస్తున్న క్రమంలో 'ఇదేనా బంగారు తెలంగాణ' అంటూ నినదించారు. సభ ముగిసే వరకు పోలీస్‌స్టేషన్లలో ఉంచుకొని తరువాత వారందరిని వదిలేశారు. పోలీస్‌లు అదుపులోకి తీసుకున్న వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కటకం శ్రీధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎగదండి స్వామి, టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఇబాదుల్లాఖాన్, రాజవీర్, శ్రీనివాస్, వెంకటి తదితరులు ఉన్నారు.



ప్రతిపక్ష నాయకులను వాహనాల్లో తరలిస్తున్న పోలీసులు

ప్రజాభిప్రాయ సేకరణలో పలువురి మనోగతం..

గంభీరావుపేట: కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ పనులపై గంభీరావుపేట మండలంలోని నర్మాల ఎగువ మానేరు వద్ద శనివారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్యాకేజీపై నిర్వాసిత గ్రామాల ప్రజలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతం సుభిక్షం..


- నర్సాగౌడ్, మా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు



కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ పనులు పూర్తయితే ఈ ప్రాంతం సుభిక్షంగా ఉంటుంది. నీటి సమస్యలను శాశ్వతం గా నిర్మూలించేందుకు ఇంత పెద్ద బృహత్తర పథకాన్ని చేపట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజల తరపున ధన్యవాదాలు. పర్యావరణానికి ఎలాంటి ముప్పులేదని నీళ్ళతోనే అందరూ బాగుంటారు.

అభిప్రాయం చెప్పడానికి సెలవు పెట్టి వచ్చాను..

- రాచర్ల వెంకన్న, ఉపాధ్యాయుడు..



కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ పనులపై అభిప్రాయం చెప్పేందుకు సెలవు పెట్టి వచ్చాను. బంగారు తెలంగాణ సాధించుకోటానికి నీళ్ళే ప్రధానం. ఆ నీళ్ళు పుష్కలంగా ఉండాలంటే కాళేశ్వరం ప్రాజెక్టు పనులు వేగంగా జరగాలి.ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి ఢోకా లేదు.

దీర్ఘకాలిక ప్రయోజనాల కోసమే..

- శరత్‌రావు, ముస్తాబాద్ జడ్పీటీసీ



దీర్ఘకాలిక ప్రయోజనాల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు పథకాన్ని ప్రభుత్వం చేపట్టింది. నియోజకవర్గంలో లక్షా 50 వేల ఎకరాల వ్యవసాయ భూములను సస్యశ్యామలం చేసే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టు ప్యాకేజీ పనులు మొదలుపెట్టాం. ఈ పథకం రావడం మనందరి అదృష్టంగా భావించాలి. ప్రాజెక్టుల ద్వారా నీరు వస్తుందని, నీటితోనే పర్యావరణానికి మేలు జరుగుతుంది... ఎలాంటి కీడు ఉండదు.

అన్నింటికి నీరే ప్రధానం..

- చీటి వెంకట నర్సింగరావు, రైతు, ముస్తాబాద్



అన్నింటికి నీరే ప్రదానం. నీరు లేకపోతే అంతా శూన్యం.నీటితోనే చెట్లు, పంటలు, పర్యావరణం సమృద్ధిగా ఉంటుంది. ఒకప్పుడు మానేరు ప్రాజెక్టు పరిరక్షణ కోసం ఎన్నో ఉద్యమాలు జరిగాయి. మానేరులో ఎప్పుడు నీరు ఉండే పథకం రావడం మాకూ సంతోషంగా ఉంది. దీనికి అందరూ సానుకూలంగా ఉండాలి.

ముందస్తు సమాచారం ఇవ్వలేదు..

- ఆనందరెడ్డి, రైతు సోమరంపేట



కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణపై గ్రామాల్లో నెల రోజుల ముందే సమాచారం ఇస్తే బాగుండేది. అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదు. ఇప్పటికైనా ఈ ప్రాజెక్టు పరిధిలో ఎన్ని గ్రామాల్లో భూములు కోల్పోతున్నారనే విషయాన్ని తేల్చాలి. ఎంత నష్టం వాటిల్లుతోంది అనే వివరాలు సేకరించాలి. అప్పుడే ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి. ఇంత దూరంలో ఈ సభను ఎందుకు పెట్టారో చెప్పాలి.. అందరికీ అందుబాటులో అనువైన స్థలంలో పెట్టేది ఉండే.

ఈ ప్రాజెక్టు నిర్మిస్తేనే బాగుంటది..

- ఏఎంసీ ఛైర్మన్ సుతారి సంపూర్ణ..



ఈ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తేనే ఈ ప్రాంతంలో తాగు, సాగునీటికి కొదవ ఉండది. అందరూ దీనికి సహకరించి ప్రాజెక్టు ప్యాకేజీ పనులకు వేగంగా పూర్తయ్యేందుకు మనవంతు కృషి చేయాలి. ఈ పథకం త్వరితగతిన పూర్తి జరిగితే రెండు పంటలు సాగు చేయొచ్చు. ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు ఈ సందర్భంగా ఇక్కడి ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు..

పర్యావరణానికి ఎలాంటి ఇబ్బంది లేదు..

- దోర్నాల లక్ష్మారెడ్డి, సెస్ ఛైర్మన్



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో పర్యావరణానికి ఎలాంటి ఇబ్బంది లేదు. ప్రవహించే నీటితో జీవితాలు ఆరోగ్యంగా ఉంటాయి. అటవీ సంపద పెరగడంతోపాటు నీటి సమస్య తీరుతుంది. ప్రాజెక్టుల నిర్మాణాలతో పర్యావరణం మరింత వృద్ధి చెందుతుంది.

అనుమతులు తొందరగా ఇవ్వాలి..

- సెస్ డైరెక్టర్ కొక్కు దేవేందర్‌యాదవ్..



ఈ ప్రాంతం సస్యశ్యామలం కోసం అధికారులు కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ పనులకు తొందరగా అనుమతులు ఇవ్వాలి. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని రైతుల మేలు కోసం ప్రభుత్వం ఈ పనులను ప్రవేశపెట్టింది. ఈ ప్రాజెక్టు పనులకు అందరు అనుకూలంగా ఉన్నారు. ఈ విషయం ప్రజాభిప్రాయ వేదిక ద్వారా తెలిసింది. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు.

పర్యావరణం కిందకు మేము కూడా వస్తాం..

- అశోక్.. అనంతగిరి.




పర్యావరణం అంటే చెట్లు, గుట్టలు మనుషులు కూడా వస్తారు. మా గ్రామంలో ఈ ప్రాజెక్టు కింద 3,300 ఎకరాల భూములు కోల్పోతున్నాం. ఎక్కువ శాతం అటవీ ప్రాంతం, గుట్టలు కోల్పోతున్నాం. ఇప్పటికే బోరు బావుల్లో నీరు తగ్గిపోయింది. మా పరిస్థితిని కూడా దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉంది.

రికార్డుల జ్యోతి

- ప్రతిభ ఉన్న వారి కోసమే ఈ ప్రయత్నం
- ప్రతిభకు గుర్తింపునిచ్చేది రికార్డు
- అవార్డులు, రివార్డులే కళాకారులకు అన్నీ...
- కూచిపూడిలో డాక్టరేట్ అందుకోవడం సంతోషం
- ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రంగా జ్యోతి





ఇంటర్వ్యూ

గోదావరిఖని: నేను కళాకారిణిగా ప్రదర్శనలిచ్చాను.. కూచిపూడి నాట్యంలో పలు ప్రదర్శనలిచ్చి అవార్డులు అందుకున్నా... రికార్డు పొందాను... అలా రికార్డు నేనొక్కదానినే కాదు... నా లాంటి వారు ఎంతోమంది ప్రతిభ కలిగిన వారున్నారు... వారందరికీ ఈ అవార్డులో చోటు దక్కాలనే నా తపన. కళాకారిణిగా కళాకారులకు తృప్తినిచ్చేది అవార్డులు, రికార్డులే. ప్రతిభ కలిగిన కళాకారులను ప్రోత్సహించాలని ముందుకెళుతున్నా. రెండేళ్ల క్రితం వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థలో కో ఆర్డినేటర్‌గా మొదలైన నా ప్రయాణం ఇప్పటి వరకు 12అంశాలలో రికార్డు నమోదు చేశాం. ఇంకా రికార్డు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం అంటూ పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రంగ జ్యోతితో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూ.

ప్రశ్న: ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ కో ఆర్డినేటర్‌గా మీ ప్రయాణం ఎప్పుడు మొదలైంది. ఎలా అవకాశం వచ్చింది?

జ: రెండేళ్ల క్రితం నుంచి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో కో ఆర్డినేటర్‌గా పని చేస్తున్నాను. కరీంనగర్‌లో 600 సభ్యులతో ఒక వండర్ బుక్ రికార్డుకు కరీంనగర్ ఆర్గనైజర్ వారు నర్తకిగా ఎంపిక చేశారు. ఆ సమయంలో నేను పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో కూచిపూడిలో పీజీ కోర్సు చేరాను. నేను ఆర్గనైజర్ కోసం దరఖాస్తు చేసుకున్నాను. ఆ సమయంలో తెలంగాణ రాష్ట్రంలో నేను ఒక్కదానిని కావడం, అర్హతలు ఉండడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు కో ఆర్డినేటర్‌గా అవకాశం వచ్చింది.

ప్రశ్న: ఈ వండర్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ ఎక్కడిది?

జ: లండన్‌కు చెందిన సంస్థ ఇది. ఈ సంస్థను డాక్టర్ నీలం కపూర్ స్థాపించారు. మన దేశంలో ఈ సంస్థ చీఫ్‌గా బింగి నరేందర్‌గౌడ్ వ్యవహరిస్తున్నారు.

ప్రశ్న: ఈ సంస్థకు ఏమైనా ఏజెన్సీ, బ్రాంచ్‌లు ఉన్నాయా? మీరు ఏ ఏజెన్సీ ద్వారా పని చేస్తున్నారు?

జ: సంస్థ ఒక్కటే. లండన్‌లోనే ఉంది. 170దేశాల్లో ఈ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ ఉంది. మన దేశంలో మాత్రం సంస్థ చీఫ్ ఒక్కరే ఉంటారు. ఇక జిల్లాలకు కో ఆర్డినేటర్లు ఉంటారు.

ప్రశ్న: ఈ వండర్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థలో ఎందుకు చేయాలనిపించింది?

జ: రవీంద్రభారతిలో గిన్నిస్ బుక్ రికార్డులో శిష్యురాలిగా, గురువుగా నాలుగుసార్లు అవకాశం పొందాను. నేను ఒక్కదానినే తీసుకోవడం కాదు ఈ ప్రాంతంలో ఎంతో కళాకారులు ఉన్నారు. వారికి కూడా ప్రోత్సాహం కావాలని, వారు కూడా రికార్డులు పొందాలని ఆలోచనతో ఈ సంస్థలో అవకాశం రాగానే అందుకున్నాను.



ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని కార్యక్రమాలను రికార్డు చేశారు?

జ: ఇప్పటి వరకు12 కార్యక్రమాలను రికార్డు చేశాను. మొదటి రికార్డును గోదావరిఖనికి చెందిన రాకెట్స్ డ్యాన్స్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకుడు గొరేష్ ట్యూబ్‌లైట్లు తినడంతోపాటు నాన్‌స్టాప్ భరతనాట్యం, వరంగల్‌లో ఆయుర్వేద వైద్యుడు మూడు లక్షల మందికి ఉచిత వైద్యం అందించడం, 3.7 కిలోమీటర్ల పొడవు గల జాతీయ జెండా ప్రదర్శన ఇలా ఎన్నో వండర్ రికార్డులో చోటు పొందాయి.

ప్రశ్న: రికార్డు చేయాలంటే ప్రాథమికంగా మీకు ఇవ్వాల్సిన సమాచారం ఏమిటి? ఎవరికి ఇవ్వాలి?

జ: రికార్డు చేయడానికి ఎవరైనా చేయవచ్చు. అందుకు వాళ్లు చేయాలనుకుంటున్న అంశంపై వచ్చి కలిసి సమాచారం ఇవ్వాలి. అంతకు ముందే ఎవరైనా చేసి ఉంటే విషయం చెబుతాం. దానికంటే అదనంగా బ్రేక్ చేస్తే రికార్డు చేస్తాం. ఒక నెల ముందు దరఖాస్తు చేసుకోవాలి.

ప్రశ్న: రికార్డుతో ప్రయోజనం ఏమిటి?

జ: కళాకారులకు అవార్డు, రివార్డులే గుర్తింపు. ఏ ప్రయోజనం కోసం కళ తాపత్రయపడదు. దాగిన్న కళలు, ప్రతిభను వెలికితీయడమే రికార్డు పని. దాంతో సమాజంలో గుర్తింపు. అంతే.!

ప్రశ్న: కో ఆర్డినేటర్‌గా మీ పరిధి?

జ: పరిధి ఏమి లేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఎక్కడ రికార్డు అంశాలు ఉంటే సంస్థ వెళ్లమన్న ప్రాంతానికి వెళ్లి రికార్డు చేస్తాం.

ప్రశ్న: కో ఆర్డినేటర్‌గా కాకుండా ఇంకా ఏమైనా?

జ: దశాబ్దన్నరకుపైగా నాట్య కళాకారిణిగా ప్రదర్శనలు ఇవ్వడంతోపాటు కూచిపూడిలో ఎంతో మందికి శిక్షణ ఇస్తున్నాను. కూచిపూడిలో అమెరికా కాలిఫోరియా యూనివర్సిటీ అనుబంధ సంస్థ యునైటెడ్ టియో లాజికల్ యూనివర్సిటీ నుంచి భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో కూచిపూడి ప్రత్యేకతలతో డాక్టరేట్ అందుకున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి మహిళా డాక్టరేట్ పొందడం సంతోషం. ఇక వండర్ బుక్ ఆఫ్ రికార్డుతో పాటు ఇటీవలనే జూనియర్ బుక్ ఆఫ్ రికార్డు కో ఆర్డినేటర్‌గా కూడా అవకాశం వచ్చింది.

ప్రశ్న:మీ కుటుంబ నేపథ్యం?

జ: మాది రామగుండం. నాకు ఇద్దరు అక్కలు, ఒక అన్న. నాన్న చిన్నతనంలో చనిపోయారు. అలా ఆర్థికంగా ఇబ్బందులు పడ్డాం. భర్త మార్కెటింగ్ చేస్తారు. నాకు ఒక బాబు. కూచిపూడి, భరతనాట్యంలో శిక్షణ ఇస్తున్నాను.



జగిత్యాల అర్బన్: భవిష్యత్‌లో కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండేందుకు బీమా పాలసీలు తీసుకుంటుంటారు. క్లెయిమ్‌ల సందర్భంలో కొన్ని తిరస్కరణకు గురవుతుంటాయి. బీమా కంపెనీలు ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను తిరస్కరించేందుకు చట్టబద్ధమైన కారణాలు ఉంటాయి. బీమా చేసిన వారు క్లెయిమ్‌లు తిరస్కరణకు గురికాకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

ఫారంలో పూర్తి వివరాలు నింపాలి...

చాలా మంది పాలసీదారులు తమ పాలసీ దరఖాస్తును సొంతంగా నింపకుండా బీమా ఏజెంట్లకే వదిలేస్తుంటారు. ఇలా చేయడం సరికాదు. దరఖాస్తులో పూర్తి వివరాలు ఇవ్వకపోతే క్లెయిమ్‌ల సందర్భంలో ఇబ్బందులు ఎదురవుతాయి.

సమాచారం దాచి పెట్టవద్దు..


పాలసీ దరఖాస్తులో పొందుపరిచే ప్రతి సమాచారం కీలకమే. దీని ఆధారంగానే బీమా కంపెనీలు ప్రీమియం నిర్ణయిస్తుంటాయి. మీ వయస్సు, వృత్తి, ధూమపానం, మద్యపాన సేవన అలవాట్లు, అప్పటికే ఉన్న రుగ్మతలు, కుటుంబ ఆరోగ్య సమస్యలు, ఇతరత్ర పాలసీ సమాచారం మొదలైనవన్నీ కూడా పొందుపర్చాలి. లేదంటే క్లెయిమ్ రిజెక్ట్ కావడానికి కూడా ఇవి కారణంగా మారవచ్చు.

పాలసీ రెన్యూవల్...

యాక్టివ్‌గా ఉన్న పాలసీ క్లెయిమ్‌లను మాత్రమే బీమా సంస్థలు చెల్లిస్తాయి. అంతేకాదు ప్రీమియం గడువులోగా చెల్లించాలి. లేదంటే పాలసీ లాప్స్ అయిపోయిందన్న కారణాలతో క్లెయిమ్‌లు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంటుంది.

నామినీ వివరాలు అప్‌డేట్‌గా ఉండాలి..

సాధారణంగా పెళ్లికి ముందు ఉండే పాలసీల్లో తల్లిదండ్రులనే నామినీలుగా పేర్కొంటారు. అయితే పెళ్లి జరిగిన తర్వాత జీవిత భాగస్వామి పేరును కూడా చేర్చడం ఉత్తమం. ఇలా చేయడం వల్ల భవిష్యత్‌లో జరిగే చెల్లింపుల సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు.



మీ కోసం

క్లెయిమ్‌లు ఫైల్ చేయడంలో జాప్యం వద్దు...

క్లెయిమ్‌లను ఫైల్ చేయడంలో ఏమాత్రం జాప్యం చేయకూడదు. ఇది పలు సందేహాలకు దారి తీస్తుంది. సాదారనంగా బీమా కంపెనీలు క్లెయిమ్ విషయంలో సహాయం చేసేందుకు ఒక అధికారిని నియమిస్తాయి. పాలసీదారు తాను తీసుకున్న పాలసీ గురించి పూర్తిగా తెలుసుకోవాలి. ఏజెంట్ కాంటాక్ట్ నెంబర్, బీమా సంస్థ గురించి, క్లెయిమ్‌కు అవసరమైన అన్ని రకాల పత్రాలు, పూర్తి సమాచారాన్ని నామినీలకు తెలియజేయడం ఉత్తమం.



బీమా పాలసీలపై అవగాహన పెంచుకోవాలి...

ఏవీఎల్ఎన్ చారి, ఎల్ఐసీ డెవలప్‌మెంట్ అఫీసర్, జగిత్యాల.



బీమా పాలసీలను తీసుకునేటప్పుడు ప్రతి ఒక్కరు వాటిపై అవగాహన పెంచుకోవాలి. తీసుకునే పాలసీ గురించి ముందుగానే తెలుసుకోవాలి. పాలసీ వివరాలను తప్పని సరిగా నామినీకి తెలియజేయాలి. పాలసీని పూర్తిగా అర్థం చేసుకుని తీసుకుంటే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మార్చుకోవచ్చు.

బీమా పాలసీ తీసుకుంటున్నారా..!

● చిన్న చిన్న తప్పులతో క్లెయిమ్‌ల తిరస్కరణ ● జాగ్రత్తలు తీసుకుంటే మేలంటున్న నిపుణులు



పల్లెల్లో మొదలైన 'పంచాయితీ'

● ముగిసిస సర్పంచ్‌ల నాలుగేళ్ల పాలన ● ఉపసర్పంచ్ స్థానాలకు అవిశ్వాస బెడద

● పల్లెల్లో జోరందుకున్న రాజకీయాలు ● రాబోయే ఎన్నికల్లో చక్రం తిప్పేందుకు వ్యూహం

వేములవాడ టౌన్ : గ్రామీణ ప్రాంతంలో రాజకీయాలు జోరందుకున్నాయి. సర్పంచ్‌ల పదవీ కాలం నాలుగు సంవత్సరాలు పూర్తికావడంతో పంచాయతీల్లో అవిశ్వాస తీర్మానాలు పెట్టేందుకు రాజ్యాంగబద్ద హక్కు లభించింది. అయితే ప్రజల ద్వారా నేరుగా ఎన్నికైన సర్పంచ్‌లపై అవిశ్వాసం పెట్టే వీలులేదు. కానీ వార్డు సభ్యుల ద్వారా ఎన్నికైన ఉపసర్పంచ్‌పై మాత్రం అవిశ్వాసం పెట్టే అవకాశం వార్డు సభ్యులకు దక్కుతోంది. దీంతో ఇన్నాళ్లు ఏ లొల్లి లేకుండా ఉన్న పల్లెల్లో అవిశ్వాస తీర్మానాలు జోరందుకున్నాయి.

తాజాగా వేములవాడ మండలం నాంపెల్లి గ్రామపంచాయతీలో ఉపసర్పంచ్ దండుగుల నాంపెల్లిపై వార్డు సభ్యులు అవిశ్వాస తీర్మానం పెట్టారు. దీంతో నాంపెల్లి రాజకీయాలు రసవత్తరంగా మారాయి. వేములవాడ మండలంలో 28 గ్రామపంచాయతీలు వున్నాయి. 28 గ్రామ పంచాయతీలకుగాను సర్పంచ్, ఉపసర్పంచ్‌ల పాలకవర్గం కొనసాగుతున్నాయి. గతంలో రెండున్నరేళ్లు పూర్తి చేసుకుంటేనే అవిశ్వాస తీర్మానం పెట్టేవారు. కానీ 2004లో నాలుగు సంవత్సరాల వరకు అవిశ్వాసం పెట్టారాదు అనే నిబంధనలు తీసుకువచ్చారు. గ్రామ పంచాయతీల్లో చీటికి మాటికి అవిశ్వాసం పెడితే అభివృద్ధి గాడితప్పుతుందన్న ఆలోచనతో దాన్ని కాస్త నాలుగేళ్లకు పొడిగించారు. నాలుగేళ్లు పూర్తిఅయిన తర్వాతే అవిశ్వాసం పెట్టేలా కొత్త చట్టం ప్రవేశపెట్టారు.


అవిశ్వాసం పెట్టే తీరు...

ఉపసర్పంచ్‌పై అవిశ్వాసం తీర్మానం తీసుకొచ్చేందుకు మెజార్టీ వార్డు సభ్యుల తీర్మానం అవసరం. ఉదాహరణకు ఒక గ్రామపంచాయతీలో 15 మంది వార్డు సభ్యులు ఉంటే 8 మంది ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు అనుకూలంగా తీర్మానం చేయాలి, ఉపపర్పంచ్‌పై ఎందుకు అవిశ్వాసం పెడుతున్నారో ఒక లేఖలో పేర్కొంటూ మెజార్టీ వార్డు సభ్యులు సంతకం చేసి అర్డీవోకు సమర్పించాలి. అర్డీవో సదరు వార్డు సభ్యులు చేసిన సంతకాలు నిజమో కాదో అనే దానిపై విచారణ జరిపిస్తారు.

ఈ నివేదిక ఆధారంగా పంచాయతీ అధికారులకు సమాచారం అందిస్తారు. సంబంధిత పంచాయతీ అధికారులు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా అవిశ్వాస తీర్మానాన్ని పర్యవేక్షిస్తారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం ఏర్పాటు తర్వాత మెజార్టీ సభ్యులు సమావేశంలో పాల్గొంటేనే కొనసాగుతుంది. సమావేశంలో పాల్గొన్న సభ్యుల్లో మెజార్టీ సభ్యులు అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేస్తే ఉపసర్పంచ్‌పై వేటు పడుతుంది. ఒకవేళ ఎవరైన సభ్యులు మనసు మార్చుకొని అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఓటు వేస్తే అవిశ్వాసం వీగిపోయినట్లుగా ప్రకటించి సదరు వ్యక్తినే ఉపసర్పంచ్‌గా కొనసాగిస్తారు. ఈ తతాంగం అంతా వార్డు సభ్యులు అర్డీవోకు అవిశ్వాస తీర్మానం పత్రాలు అందించిన నెలరోజుల్లోనే పూర్తి చేసే అవకాశం ఉంటుంది.

పత్తి పూత దశ నుంచి

మెళకువలు పాటించాలి



హుజూరాబాద్: ప్రస్తుతం పత్తి పూత దశనుంచి పిందె కాయ దశలో ఉంది. గత వారంలో కురిసిన వర్షాలకు ప్రత్యేకంగా బరువైన నల్ల రేగడి నేలల్లో పత్తి మొక్కలు వడలినట్లు గుంపులు గుంపులుగా చనిపోతున్నాయని హుజూరాబాద్ ఏడీఏ దామోదర్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం పత్తి చేలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన తెలిపారు. అధిక తేమ వల్ల మొకకలు చనిపోతున్నాయి. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే సూచన ఉంది. ఈ పరిస్థితుల్లో చేలలో నీళ్ల ఆగకుండా చూసుకోవాలి. మొక్కలు త్వరగా కోలుకోవడానికి వీలుగా 19:19:19 లేదా 13:0:45 లేదా 25:25:0 ఏదో ఒకదానిని కిలో, ప్రాపికోనజోన్ 200 మిల్లీ లీటర్లకు కలిపి ఎకరాకు పిచికారి చేయాలి. వారం తర్వాత కార్బెండిజం+మ్యాంకోజెబ్ 500గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలి. పత్తిలో ఇప్పుడున్న పదునును ఆసరాగా చేసుకొని 35 కిలోలకు యూరియా, 20 కిలోల పొటాష్ ఎరువును ఎకరాకు పై పాటుగా వేయాలి.

● రసం పీల్చే పురుగులు..



- **పచ్చదోమ:** పత్తిలో అక్కడక్కడ పచ్చదోమ ఆశించి ఆకుల నుంచి రసాన్ని పీల్చడం వల్ల ఆకుల అంచుల వెంబడి ఎర్రబడి డొప్పలాగా తయారవుతాయి. నివారణకు ఫిప్రోనిల్ 400 మిల్లీలీటర్లు (రీజెంట్) లేదా ఫ్లోనికామిడ్ 200 గ్రాములు ఎ కరాకు లేదా ఫ్లూ పై రాడిప్యూరోన్ శివాంటో 300 మిల్లీలీటర్లు ఎక రాకు పిచికారి చేయాలి.
- **పేను బంక:** పత్తిలో అక్కడక్కడ పేను బంక పురుగు ఆశించి నష్టపరుస్తుంది. నివారణకు ఎసిఫేట్ 300 గ్రాములు లేదా థమోవిధాక్సామ్ 50 గ్రాములు ఎకరాకు లేదా ఎసిటామిపైడ్ 50 గ్రాములు ఎకరాకు పిచికారి చేయాలి.
- **తామర పురుగులు:** చిన్నపురుగు ఆకులు అడుగు భాగం నుంచి రసాన్ని పీల్చడం వల్ల, ఆకులపై రాగిరంగు గీతలు మెరుస్తూ కనిపిస్తాయి. నివారణకు ఫిప్రోనిల్ 400 మిల్లీ లీటర్లు ఎకరాకు పిచికారి చేయాలి.పత్తిలో పెనుబంక, పచ్చదోమ, తెల్లదోమ ఒకే సారి కనిపిస్తే ఫ్లూపైరాడిప్యూరోన్ 300 మిల్లీలీటర్లు(శివాంటోప్రైమ్) లేదా ట్రాన్స్‌ఫామ్ సల్ఫాక్జాప్లోర్ 200 మిల్లీలీటర్లు ఎకరాకు పిచారి చేయాలి.. రసం పీల్చే పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే అధిక తేమ ఉన్న పత్తిలో గూడరాలుతుంది. కాబట్టి పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు ప్లానిలోఫిక్స్ 4.5 మిల్లీలీటర్లు 10లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.
- **వరి:** కాండం తొలుచు పురుగు నివారణకు నాటి 20 రోజులైన పొలంలో 39 గుళికలు కార్బోఫ్యూరాన్ 10 కిలోలు ఎకరాకు లేదా నాటి 25 రోజులు దాటిన వరిలో కార్బాప్‌హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు పిచికారి చేయాలి..

కృషి



రంగులు వేయండి



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wristwatch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో
గెలవలేని దాన్ని,
చిరునవ్వుతో
గెలవగలం.
- ఎమర్సన్


జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి





పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ట్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!




● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?


పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : పాలన
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2.పీడనం
3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST
3. CITY 4. KITE

"పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన **YOUTHFUL ENTERTAINER**

SUPER HIT... నేడే చూడండి



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15

తారకరామ - కాచిగూడ 10.45,2.15,5.45,9.15
సత్యం - అమీర్‌పేట్ 11.30,2.30,6.30,9.30
వైజయంతి - నాచారం 10.45,2.00,5.45,9.00
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
ALANKAR **అలంకార్** - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00 Fully Renovated with 2K Projectionతో గొప్ప ప్రారంభ చిత్రం

PRASADS ఎ/సి - 9.15,10.30,12.45,4.00 6.45,10.15 బిగ్‌స్క్రీన్: 9.00,7.30PM
PVR 10.00,10.55,1.25,4.45,7.05,11.00
PVR బంజారాహిల్స్ 10.15,4.00,7.10,11.10
PVR పంజాగుట్ట 10.00,1.10,4.40,7.55,11.00
PVR 10.00,11.00,12.45,3.45,4.15,6.45,7.15,10.20,11.00
INOX 10.25,12.50,3.55,6.10,7.15,10.00
INOX 10.05,1.45,3.35,6.10,9.50

Cinemax AMEERPET అమీర్‌పేట్ 10.00,1.50,7.20,10.55
Cinemax SHAMEERPET శామీర్‌పేట్ 10.05,1.40,4.25,10.50
Cinépolis KUKATPALLY 10.30,1.30,4.30,7.20,10.30
Cinépolis 10.10,12.20,1.35,4.10,7.00,10.10
Cinépolis ATTAPUR 10.10,12.20,1.35,4.10,7.00,10.10
TIVOLI SECUNDERABAD 10.00,1.25,4.10,7.20,10.45
Cine Planet 9.50,1.25,4.05,7.15,10.35
దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.00,7.30,11.00

ఇ.సి.ఐ.ఎల్ రోడ్ 10.45,2.00,5.45,9.00
ASIAN 9.50,1.15,4.00,7.05,10.15,10.30
ASIAN CINEPRIDE మూసాపేట్ - 2.15,6.00,9.45
ASIAN MULTIPLEX 9.50,1.15,4.05,7.15,10.45
ASIAN 10.00,1.25,4.10,7.00,10.30
ASIAN RADHIKA 9.50,1.25,4.00,7.00,10.35
ASIAN దిల్‌సుఖ్‌నగర్-10.45,2.15,5.45,9.15

Cinetown మియాపూర్ - 10.45,2.15,5.45,9.15
MULTIPLEX ఎల్.బి.నగర్ - 9.45,1.10,7.00,10.30
ASIAN SHAH చింతల్ - 10.45,5.45,9.30
ASIAN హన్మకొండ 9.50,1.00,4.10,7.00,10.30
GEETHA ASIAN నిజామాబాద్ 9.50,1.15,4.00,7.25,10.45
ప్రతీమ మల్టీప్లెక్స్ - కరీంనగర్
ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.45,3.00,6.45,10.00
శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట్ 11.30AM
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహుదూర్‌పుర 11.15,2.30,5.45,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 10.45,2.15,5.45,9.15
BRహైటెక్ - మాదాపూర్ 11.00,2.45,6.00,9.45
విమల్ ఎ/సి - బాలానగర్ 10.45,2.15,5.45,9.15

ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.00,5.45,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.006.00,9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,9.00
INIARA **రామకృష్ణ** 70 ఎ/సి - అబిడ్స్ 11.00,2.30

శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
MUKTA A2 **రామకృష్ణ** 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.15,6.00,9.15
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎబొల్లారం 11.00,2.00,6.00,9.00
రంగా ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
కళ్యాణి ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

దేవి 70 ఎ/సి - వరంగల్
నర్తకి 70 ఎ/సి - ఖమ్మం
నటరాజ్ - ఆదిలాబాద్
రాజా ఎ/సి - కరీంనగర్
గంగినేని ఎ/సి - మెదక్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - సిసిసి క్రాస్ రోడ్స్

శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
రాజేష్ ఎ/సి - గోదావరిఖని
లక్ష్మి 70 ఎ/సి - సిరిసిల్లా
హరిహర ఎ/సి - జమ్మికుంట
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

మహేశ్వరి - కొత్తగూడెం
శాంతి ఎ/సి - పాల్వంచ
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
సత్యభాస్కర్ - మణుగూరు
వాసవి ఎ/సి - మధిర

సితార ఎ/సి - సంగారెడ్డి
శ్రీనివాస ఎ/సి - నర్సాపూర్
మహేశ్వరి - సదాశివపేట్
యాదగిరి ఎ/సి - గజ్వేల్
బృందావన్ ఎ/సి - వనపర్తి
సాయిబాబా - షాద్‌నగర్
సత్యలక్ష్మి ఎ/సి - అచ్చంపేట్
నవరంగ్ ఎ/సి - గద్వాల్

శ్రీరామ - నాగర్‌కర్నూల్
మనోహర్ - నారాయణ్‌పేట్
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర - కొల్లాపూర్
పార్థసారథి - కల్వకుర్తి
భువనేశ్వరి ఎ/సి - ఐజా

రఘునాథ - దేవరకద్ర
రాఘవేంద్ర - మక్తాల్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్

సాయిబాబా - హుజూర్‌నగర్
శ్రీనివాస - చౌటుప్పల్
దేవి ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్
శైలజా ఎ/సి - వికారాబాద్
శాంతమహల్ - తాండూర్
లక్ష్మి ఎ/సి -శంకర్‌పల్లి

మణికంఠ ఎ/సి - చేవెళ్ళ
స్వర్ణ కళామందిర్ - జనగాం
Fully Renovated with 2K Projection with Luxury seats
భవాని ఎ/సి - ఖాజీపేట్
రాంరాజ్ - నర్సంపేట్
ఆనంద్ - భూపాల్‌పల్లి
వెంకటరామ - మహబూబాబాద్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మి 70 ఎ/సి - మర్రిపెడ

కాకతీయ - పరకాల
సందీప్ ఎ/సి - గంగావతి
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
యాదగిరి ఎ/సి - గజ్వేల్
సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి
మహేశ్వరి ఎ/సి - ఆర్మూర్
శ్రీనివాస ఎ/సి - భీంగల్
KFC

ప్రేమికుడే సైనికుడయితే
జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 3వ వారం



సంధ్య
35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 2.15PM | SVC **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PVR ఎ/సి -కూకట్‌పల్లి - 2.00PM
INOX ఎ/సి - 1.35,4.25,10.15
ASIAN కూకట్‌పల్లి ఎ/సి - 4.40PM
ASIAN అత్తాపూర్ - 1.40,7.30
ASIAN RADHIKA రాధికా ఎ/సి - కాప్రా 7.40PM
ASIAN ఉప్పల్ - 10.40,1.40,7.25
Cine Planet ఎ/సి - కోంపల్లి 1.20
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX ఎల్.బి.నగర్ - 10.15PM
ASIAN హన్మకొండ - 10.40,4.30,10.25
GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25
- వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట 2.30,6.30,9.30

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

భుజంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
S2 సినిమా - వరంగల్
అశోక - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
SVC కృష్ణ K.M - జనగాం
అరవింద్ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
అశ్వినీ కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
